SRI VENKATESVARA ORIENTAL SERIES No. 39

Editor :—PROF. P. V. RAMANUJASWAMI, M.A.

SONGS OF TALLAPAKA POETS

WITH NOTATION BY

R. ANANTAKRISHNA SARMA

READER IN MUSIC

Sri Venkatesvara Oriental Institute, Tirupati

PUBLISHED UNDER THE AUTHORITY OF

SRI C. ANNA RAO, B.A.

EXECUTIVE OFFICER

on behalf of the Board of Trustees, T. T. Devasthanams, Tirupati



894.8271
ANN

PRINTED AT

TIRUMALA-TIRUPATI DEVASTHANAMS PR

TIRUPATI

1952

C.I

AOUA101B127

SRI VENKATESVARA ORIENTAL SERIES No. 39.

Editor :— Prof: P. V. RAMANUJASWAMI, M. A.

తాళ్ళపాకపాటలు

(స్వరసహితము)

(మొదటి సంపుటము)

శ్రీవేంకటేశ్వరప్రాచ్యపరిశోధనాలయమున సంగీతవాఙ్మయ పరిశోధకుఁడగు

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ

స్వరపఱిచినవి.

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ఆఫ్ ట్రస్టీసువారి తరపున

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారగు

శ్రీ చెలికాని అన్నారావు, బి. ఏ., గారి యనుమతిని

ప్రకటింపఁబడినది.

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N11306

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
11306

తిరుపతి

తిరుమల తిరుపతి దేవస్థానముల ముద్రాక్షరశాల

1952

T
894.8271
ANN
V.1



శ్రీ

క. పావనములు హరిభ క్తివి
భావనములు సర్వమంత్ర పరమరహస్యా
ద్భావనములు గాయకనిక
రావనములు తాళ్ళపాక యన్నయపదముల్.

క. రంజనములు దుర్గుణగణ
భంజనములు విమలకమలభవజనకగుణా
సంజనములు సుజ్ఞానధ
నాంజనములు తాళ్ళపాకయన్నయపదముల్.

క. వేదంబులు పౌరాణిక
వాదంబులు వరకవిత్వవాణీ వీణా
నాదంబులు కృతసుజనా
హ్లాదంబులు తాళ్ళపాకయన్నయపదముల్.

క. లక్షణములు పదకవితా
రక్షణములు వివిధకుకవిరాజీ మదసం
మోక్షణములు వేంకటపతి
వీక్షణములు తాళ్ళపాకవిభుసత్కవితల్.

(చినతిరుమలాచార్యుని సంకీర్తనలక్షణము)

విషయసూచిక

	పుట
(౧) ఉపోద్ఘాతము. ...	6–15
(౨) రాగలక్షణములు. ...	౧–౨౭
(3) సంకీర్తనలు. ...	౧–౧౪౭
(౪) అకారాది సంకీర్తన సూచిక. ...	౧౪౮–౧౯౨

ఉపోద్ఘాతము

తెలుఁగుసారస్వతమున కాలమునందును పరిమాణమునందును గుణమునందును ఇప్పటికి అగ్రస్థానమలంకరించినవి తాళ్ళపాక అన్నమయ్యగారి గేయరచనలు. ఇంచుమించు ఆ యంతస్తుకే రాఁగలిగినవి ఆయనకుమారుఁడు తిరుమలయ్యగారి గేయములు. తిరుమలయ్యగారి పుత్రుఁడు చినతిరుమలాచార్యుని రచనలును గణనీయములే. పదునాలుగు వేలకు ఈషదూనముగానుండి, శ్రీ వేంకటాచలము మీఁది స్వామిసన్నిధిలోనే, రాగిరేకులందు రచయితలే చెక్కించి సంకీర్తన భాండారమున ఈనాలుగువందల యేఁబదియేండ్లుగా అసూర్యంపశ్యముగా భద్రపఱచి యున్న యీ రచనలను వెలికిఁదీసి పరిశోధించి ప్రకటించుచుండు శ్రీ తిరుమల తిరుపతి దేవాలయ కార్యనిర్వాహకుల మహా ప్రయత్నము సర్వవిధముల ఆ శ్రీనివాసులయనుగ్రహామునకును ఆ అన్నమాచార్యుల యాశీస్సులకును పాత్రమైనది.

గతెలోఁ గాఁబోలు ఈ కీర్తనలు మొట్టమొదలు నాదృష్టి నాకర్షించినవి. వట్టి సాహిత్యము మాత్రము ప్రకటింపఁబడియుండుటచేఁ అదిగూడ చాల సవరింపవలసియుండుట వలన, ఇంతలో ఏవో కారణములచే ఆపాటల తరువాతిముద్రణము కొంతకాలము నిలుపఁబడినందున వానివిషయమై కొంత యుదాసీనముగా నుంటిని. కాని యెప్పుడైనను చదివినప్పుడు ఆ రచనలందలి అసాధారణ భావనాశక్తి, భాషయందలి స్వతంత్రమధురధార, భావములందుఁ గానవచ్చు అసందిగ్ధమైన యార్జవము, విషయవైవిధ్యము — వీనికి పరవశము కాక తప్పినదికాదు.

మీఁదు మిక్కి–లి ఇవి నిబద్ధమైన గేయ ప్రబంధములుగా రచింపఁబడినవే తప్ప పద్యగద్య కావ్యములవలె చదువరికి స్వాతంత్ర్యమునిచ్చునవి కావు. నిబంధించు రాగతాళములలో ఎందును —ఒకటి రెండుచోట్లఁ దప్ప — తాళమును బేరొ్కా–నియుండలేదు. వట్టిరాగము పేరుమాత్రము సూచింపఁబడి యున్నది. రాగతాళములలో రాగముకంటె తాళమే ప్రబలతరమైనది. రాగమును మార్చినంతసులభముగా, ధారాళముగా, పాటతాళమును మార్పలేము. పాట యందలి యక్షరములు ప్రాయశః తాళగతినిబట్టియే కూర్పఁబడి యుండును. ఇట్టిచో రాగములను మాత్రము పేరొ్కా–ని, రేకులు చెక్కి–ంచినవారు తాళములనేల చెప్పరో ఊహించుట కష్టము. మఱి ఆరాగములలోఁగూడ ఎన్నో ఇప్పుడు వాడుకలో లేనివి. కొన్నిప్రబలరాగములలో కలిసిపోయినవి. మఱికొన్నిటి స్వరూపమే మన కిప్పటికి తెలియదు. తెలిసిన రాగముల లోను కర్తలు ఏకృతిని, ఏస్వరములో, ఏయేమఱుఁగుమెఱుఁగులతో ఎట్లు ఎత్తి, ఎట్లు ముక్తాయించిరో తెలిసికొను మార్గము కానరాదు. రచనలు వ్రాసిపెట్టు లిపి యేర్పడనందున, సంగీతకళ మనదేశమం దెంత అభివృద్ధిఁ జెందెనో అంత నష్టమును అనుభవించినది. స్వరపఱచి, తాళమాత్రలను అంగములను సూచించి వ్రాయు పద్ధతి సంగీతమునకు ప్రాయశః కడచిన శతాబ్దపు కడపటిభాగములోనే వ్యాప్తికి వచ్చిన దనవచ్చును. అంతకువెనుక గానకళయంతయు శ్రుతిపాఠమువలె, ఉపాధ్యాయశిష్యపరంపరల వాదానువాదప్రవాహమందే నిలిచి యుండెను. నే నెఱిఁగిన ప్రాచీన సంగీత విద్వాంసులందఱును పాఠము చేసిన కీర్తనలభాషనుమాత్రము వ్రాసిపెట్టుకొని స్వరరచనను శక్తికొలఁది ఏకసంధగానో బహుసంధగానో గురువుగారినుండి గ్రహించి సాధించిన వారే. ఇఁక ఈ తాళ్ళపాకవారి పాటలు పాడు పరిపాటి యేకారణముల చేతనై ననేమి, చాలనాళ్ళక్రిందనే క్షీణించినది. దక్షిణదేశ మందలి

నిత్యభజనక్రమములో సంప్రదాయముగా 'దేవేశగణారాధిత' నారా యణ తే నమో నమో' అను నిట్టి తాళ్ళపాకవారి పాటలొకటి రెండు పాడు పద్ధతి నేటికిని కలదని విన్నాను గాని నే నెఱుఁగను. తాళ్ళపాక వంశీయులలోగూడ ఆపాటలపద్ధతిని నిలుపుకొన్న వారు నాకుఁగానరాలేదు. మఱి సంగీతము కళగా, జీవనోపాధిగా, అభ్యసించు ఆధునిక విద్వాంసు లను త్యాగరాజస్వామి, దీక్షితులు, శ్యామాశాస్త్రులు మొదలగు మహనీయుల యపూర్వోదార రచనలు ఆకర్షించి అంతకు వెనుకటిరచనల విషయమున అసడ్డ గలుగఁజేసినవి. ప్రాచీనవిద్వాంసులు వీనిని పాడుచుండిరనుటకు సందేహములేదు. ఈశతాబ్దము మొదటిభాగమున సంగీతరచనలు సస్వరతాళగమకచిహ్నముగా ప్రచురించుటలో భగీరథ ప్రయత్నము చేసిన మహానుభావుఁడు ఎట్టియాపురపు శ్రీ సుబ్బరామ దీక్షితులు, తన 'సంగీతసంప్రదాయప్రదర్శిని' రెండవభాగపు అనుబంధ మున (పుట. ౨౨౨.) 'నామొరాలింపవే అయ్య వెంకటరమణా' అను కాంభోజిరాగ ఝంపతాళకీర్తనను, తన 'ప్రథమాభ్యాసపుస్తకము' నందు (పు. ౧౦౧.) 'శ్రీపతిపాదతీర్థమే చెడనిమందు' అను అట్ట తాళపు శంకరాభరణకీర్తనను, మొట్టమొదలు ప్రకటించెను. *

తరువాతి యే సంగీతగ్రంథమందుఁగాని తాళ్ళపాక బయకారుల పేరుగూడఁ గానరాదు. పై రెండుకృతులై నను ఏ సంగీతవిద్వాంసుఁడు గాని పాడఁగా నే వినలేదు. ఎవరై నను అనుభవరసికులగు సమర్థులు ఈ రచనల సంగీతసంప్రదాయము నుద్ధరింతురేమో యని యెంతో యాసతో నుంటినికాని అటు జరుగలేదు.

---

* ఈ రెండు కీర్తనలును రేకులలో కానరావు. 'శ్రీపతిపాద' అను నది మాత్రము శ్రీ తాళ్ళపాక వెంకటశేషాచార్యుల వారింటి వ్రాఁతప్రతిలో ఈషత్పాఠ భేదములతో నున్నది. ఇవి రెండును తాళ్ళపాకం చిన్నయ్యరచనలని దీక్షితులు వ్రాసిరి. చిన్నన్నవి ద్విపదకృతులు లభించినవిగాని గేయములు ఇంకను లభింపవలసి యున్నవి.

ఉన్న స్వరూపము తెలియనప్పుడు ఊహించియైనను అనుభవింపఁ జూచుట మానవ స్వభావచాపలము. కనుక నాకు తెలిసినరాగముల సంకీర్తనములలో, నే నూహింపఁగల తాళమునకు సరివచ్చువానిని, నే నెఱిఁగినంతలో ప్రాచీనమైన వాగ్గేయకారుల సంప్రదాయము నూఁతగా గొని, మెట్టులువేసి పాడుకొనఁ బ్రయత్నము చేసితిని. అట్లు మొట్ట మొదలు నే బాడుకోఁగలిగినది 'అలరులు గురియగ' అను అలమేలు మంగమ్మ దివ్యనృత్యపు పాట. కనుక ఈపాటలసంగ్రహములో దానినే నాందీపదముగా చేర్చితిని. నే నూహించిన స్వరరచనతోఁగూడ ర్ర-తాళ్పాక పాటలను ప్రప్రథమున తమ ఆంధ్ర వారపత్రికలో క్రమముగా ప్రకటించి నన్ను ధన్యుని జేసినవారు శ్రీ శివలెంక శంభుప్రసాదుగారు. వారియప్పు నేను నీఁగలేనిది.

ఈపాటలకు వర్ణమెట్లను కుదిరించుటకు మూలమైనది నా రచనా శక్తికాదు. మఱి ప్రాచీన వాగ్గేయకారుల దాటులే, వారి పలుకు బడులే యిందు బహుళముగా నుండుట అనుభవముగలవా రందఱికిని సుగ్రహమే. మనదేశమున సంగీత సాహిత్యరచనలు అనాదిగా అవినా భూతముగా కలిసి నడుచుచున్నను సంగీతము సాహిత్యమునకు శోభా కరము మాత్రముగానే వెనకనుండి నడచినదనియు వట్టి నాదరచనలు అంతగా పూర్వకాలమున లేవనియు చెప్పవచ్చును. ఎట్లును దక్షిణ దేశమున భక్తి, శృంగారము, వీరము మొదలగు భావములను భగవ ద్విషయముగాఁగాని, ప్రభువులను గూర్చికాని, వెలువరించు రచనలు చాలవఱకు నిబద్ధగేయములేయైనను వాని భాషారచనకు దేశములో నున్న విలువ నాదరచనకు లేదుగావుననే ఆ గానపద్ధతులు నశించినవి. లేదా అసలు గుర్తింపరానంత మార్పును జెందినవి. ఆళ్వార్ల, నాయన్మార్ల శ్రీసూక్తులన్నియు నిట్లే పరిణమించినవి. అందును ఆళ్వార్ల దివ్యప్రబంధములు వానికేర్పడిన ప్రాచీన రాగతాళములు రెంటిని

పూర్తిగా త్యజించినవి. ఇప్పటి వానిపఠనపద్ధతిలో సంగీత గంధము కూడ లేకుండుట యట్లుండఁగా కర్ణవేధకమైన కటుధ్వనియే ఆవాపో ద్వాపములతో వినవచ్చుచున్నది. శైవసమయాచారుల గేయరచనలు ఎంతో మేలనియు వాని సాంప్రదాయిక గానమును ఆయా మఠాధిపతులు ఎంతో జాగ్రత్తతో కాపాడుకొనుచు వచ్చుచున్నారనియు విన్నాను. కావచ్చును. రాజాస్థానములలోని గేయరచనలు ఆయా రాజులతో సన్నియోగశిష్టమై అంతరించినవి. భగవద్భక్తపరంపరవారు సంగీత మెట్టైనను సాహిత్యమునేమో బహుశః సంరక్షించుకొని వచ్చినారు. ఆంధ్రకర్నాటదేశములలో విష్ణుభక్తిని శివభక్తిని ఎక్కువ వ్యాప్తికిఁ దెచ్చిన శ్రీ ఆనందతీర్థ బసవేశ్వరుల కాలమునకు తరువాతనే గానశోభిత మైన భక్తిశృంగార రచనలు ఎక్కువగా బయలుదేరినవి. జనుల నుద్బోధించి యాకర్షించుటయందు, ఆత్మానుభవమునందు, గానకళకుఁ గల ప్రబలశక్తి నాకాలమువారు ఎక్కువగా కనుఁగొన్నారు. కాని వీరశైవమత భక్తులు పాట పద్యము గద్యము ఏదియుఁగాక అన్నిటి గంధమునుగల 'వచనము' అనఁబడు రచనలయందు మతప్రచారమును సాగించిరి. కన్నడములో అవి అసంఖ్యముగాఁ గలవు. కర్ణాటక వైష్ణవులు రాగతాళనిబద్ధమైన పదములనే యుపయోగించుకొనిరి. కాని రాజకీయ విప్లవముల కారణమునఁ గాఁబోలు ౧౫వ శతాబ్దమువఱకు వారి రచనా కార్యము సుస్థమై సాగలేదు. విజయనగర సామ్రాజ్యము వేళ్ళూఱి నిలుచుచున్న కాలమది. మహమ్మదీయదండయాత్రల భయము క్షీణించి దేశము శాంతిదాంతులననుభవింపనుపక్రమించిన సమయమది. ప్రజలలో అంతఃకలహాములు స్వార్థపరత మొదలగు విప్లవముతర్వాత ప్రబలు దుర్గుణములను తొలఁగించి సంస్కరింపవలసిన యవసరమది. మాధ్వమతప్రవర్తకులలో శ్రీపాదరాయస్వామి, ఆయనశిష్యుఁడు వ్యాసరాయస్వామి, ఆయన శిష్యుఁడైన పురందరదాసు మొదలగుమహా

మహులు పాటలమూలమున భక్తి, తత్వ, నీతి, ధర్మాదులను బహు ముఖముగా కన్నడభాషలో బోధించిరి. మాధ్వైష్ణవసంప్రదాయ మందు 'దాసకూటము' అనఁబడు శాశ్వతసంస్థనే నెలకొల్పిరి. అది నేటికిని నడచి వచ్చుచున్నది. ఆసంస్థవారు రచించిన 'దేవరనామ ములు' అనఁబడు పాటలు లక్షలకు మీఱినవి. అదే ౧౫-వ శతకమందే వీరశైవమతానుయాయియగు 'నిజగుణశివయోగి' అనునతఁడు చక్క-ని పాటలమూలముననే తత్త్వములను బోధించెను. 'కైవల్యపద్ధతి' అను పేరుగల ఆతని కన్నడగేయములు — సుమారు రెండువందలకు పైఁబడినవి — నేఁడును గలవు. కాని వీరశైవులలో తరువాత ఆసంప్ర దాయము వర్ధిల్లలేదు. భగవద్రామానుజుని శ్రీవైష్ణవ మతమునకును ఆంధ్రదేశములో ఆశతాబ్దమందే వ్యాప్తి మొదలై నట్లున్నది. ప్రాచీన వీరశైవులవచనరచనలు అనుకరిఁచియేకాఁబోలు, కృష్ణమాచార్యుఁడను శ్రీవైష్ణవభక్తుడు పదుమూఁడవశతకమున కాకతీయ సామ్రాజ్యకాలమున రచించిన 'సింహగిరి నరహరి వచనములు' అనునవి తప్ప ప్రాచీన రామా నుజీయుల రచనలు తెలుఁగులోఁ గానరావు. అవిగూడ ఇఁకను వెలు వడలేదు. పదునై దవశతకమందే అహోబలనృసింహదేవతనాశ్రయించి శ్రీఆదివణగోపయతీంద్రుని ప్రయత్నము తెలుఁగుదేశమున విశిష్టాద్వైత సంప్రదాయము వ్యాప్తినెక్కువ సాధింప మొదలిడినది. నందవరీకని యోగియైన తాళ్ళపాక అన్నమయ్యకు విశిష్టాద్వైతసిద్ధాంతోపదేశ మీయతీంద్రునివద్దనే జరిగినది. పంచసంస్కారములుమాత్రము అన్నమయ్యకు చాల చిన్నతనమందే శ్రీవేంకటేశ్వరుని యాజ్ఞచే 'విష్ణు' నామకుఁడగు నొకానొక యాచార్యుడు తిరుమల మీఁదనే చేసినాఁడు. ఆకాలమందలి శ్రీపాదరాయస్వామి కర్ణాటగేయరచనలు చూచిన యుత్సాహముచేఁగాఁబోలు, అన్నమాచార్యుఁడును తెలుఁగున పాటలు రచించుటకు పక్రమించి సహజప్రతిభాబలముచే అవిచ్ఛిన్నమైన భగవ

భక్తిపఞ్చకిచే అధ్యాత్మశృంగారభావభరితములైన పాటలు ముప్పది రెండువేలు రచించి, తక్కిన వారికెల్లను, తెలుఁగువారికి సత్యమైన 'పదకవితాపితామహుఁడు' అయ్యెను. అతని కుమారుఁడు పెదతిరుమలాచార్యుఁడు, మనుమలు చిన్నతిరుమలయ్య చిన్నన్నయనఁబడు చిన్నతిరువేంగళనాథుఁడును, ఆ సంప్రదాయమును ముందుకు సాగించిరి. తరువాతఁగూడ ఎందఱో పదకవులు తెలుఁగున రచనసాగించిరి కాని వారు అన్నమాచార్యుల శృంగారరసపదములననుకరించినంత అధ్యాత్మభక్తిపదములననుకరింపలేదు. మఱియు, అన్నమాచార్యులనే పూర్తిగా మఱచి తరువాతి వట్టిశృంగారపదముల కర్తయగు క్షేత్రయ్యనే పదకవితకు మూలముగా భావించినాము మనము. * తెలుగులో పద మనగా శృంగారమయమైన గేయరచనకే పేరై నది.

విస్తరమునకు లుంతవ్యుఁడను. చెప్పవచ్చినదేమనఁగా: ఈ ఐదు శతాబ్దములుగా మనదేశమున—ముఖ్యముగా తెలుఁగు కన్నడసీమలందు—ప్రవహించుచున్న పదసారస్వతమునకండగా నిలిచిన సంగీతకళ, ఒక సంప్రదాయముగాఏర్పడి, ఇంచుమించుగా ఒక స్వరూపముతోనే, ఎక్కువ రచనాభేదములు లేక, నిలిచియున్నది. రాగముల సంఖ్యగూడ మితము. మనకు లభించిన యీ ఁగర వేలకీర్తనములందెల్ల నియుక్తములైన రాగములు ఁగ ; ఒకనూటికిని దక్కువ ! ఇప్పుడు లభించిన త్యాగరాజ కీర్తనలు 2 వందలకే ఐఁ కి మించిన రాగములుపయోగింపఁబడినవి ! ఆ ఁగ టిలోను ఎక్కువగానువయోగించినవి ఐఁ రాగాలు మాత్రమే.

---

* ఇట్లే కర్ణాటకులు కర్ణాటసంగీతకళకే పితామహుఁడని పురందరదాసులను పొగడుచున్నారు. పురందరదాసుల రచనలన్నియు గానవిషయమున ఆయనకాచార్య ప్రాచార్యులైన వ్యాసరాయ శ్రీపాదరాయలపద్ధతిలోనే యున్నవి. మఱియు పురందరదాసులు అన్నమాచార్యులకు శిష్యుని పంటివాఁడు. (చూ. అన్నమాచార్య చరిత్రము పు. ఱఱ_ఱఐ)

ఇక తాళములమాట రేకులలో లేదని చెప్పితిని. కాని కన్నడాంధ్రముల లోఁగల యితరపదములను పాడునట్టి పద్ధతిని జూచినచో, ఈ పాటల యక్షరప్రమాణమును యతిప్రాసలను పరీక్షించితిమేని, ఆది, రూపకము, జంపె, అట్ట, మిశ్రచాపు, త్రిపుట, మొదలగు సుప్రసిద్ధతాళములే ఇందును ఉపయోగింపఁబడినట్లు ఊహింపవచ్చును. భావము భాషా రూపముగా మనస్సులో స్ఫురించినవెంటనే, తత్కాలమునకు స్ఫురణకు వచ్చిన యేసిద్ధమైన వర్ణమెట్టునో గ్రహించి రచనసాగించినట్లే కానవచ్చునే తప్ప నూతన నాదశరీరకల్పనకై ప్రత్యేకముగా వారు పరిశ్రమించినట్లు తోఁపదు. కనుకనే ఈ పాటలకు స్వరపఱుచుటయందు నాచేసినపని యెల్ల నాకు తెలిసినంతలో ప్రాచీన పదకీర్తనల మెట్టులకే ఈసంకీర్తనముల సాహిత్యమునతికించుట. మఱియు, స్వతంత్రముగా క్రొత్తవర్ణమెట్లు కల్పించు సాహసమునకు చేయివేతమని చాపల్యముపుట్టినను, స్థిరమైన యతిప్రాసలు, దానిననుసరించిన పదవాక్యభావముల విఱుపులు—వీనిచే దృఢముగా నియమితమైన యీ రచనలు ఆస్వతంత్రమునకవకాశమీయ లేదు. ఆప్రాకారములోపల నాచేయఁగలిగినంత చేసితిని. చేయవలసి నవి వేలు. నేఁజేసినవివఁదలు గూడఁగావు. స్వతంత్రముగా నవనవ ముగా వీనికి స్వరరచన చేయఁగల ప్రతిభాధన్యులకు కావలసినంత యవకాశమున్నది.

ఈ పాటలకు రేకులలో వేరొక్కనఁబడిన రాగములన్నియు ఇంచుమించు ప్రాఁతఁబడి నవ్యతను గోల్పోయినవనియు, కనుక ఇప్పుడు జనప్రియమైన క్రొత్త క్రొత్తరాగములలో పోకడలలో వీనిని పొదిగించి ననే తప్ప లోకులు వీని నాదరింపరనియు పలువురికి సందేహమున్నది. కొంత నిజమే. కాని రాగములరక్తికి వాని స్వరూపమునకంటె పాడు నట్టి కలావంతుని ఆధ్యాత్మికచిత్తవృత్తి ముఖ్యకారణమని నాయను

భవము. ఏరాగమందు రచించిన యేకృతినై నను మఱి యేరాగమం
దైనను పాడవచ్చుననుట సామాన్య సంగీతవిద్యార్థులుగూడ ఎఱిఁగిన
విషయమే. కనుక రాగభేదముచేత రక్తికలుగుననుట చాలా స్థూల
మైనయభిప్రాయము. మఱియు నేఁటి క్రొత్త రేపటికి ప్రాఁతగా
మారకతీరదు. ఇంతేకాదు. కర్తయుపయోగించిన పదములు భావ
ములును ప్రాఁతపడినట్లు మనకు తోఁపవచ్చునుగదా. అప్పుడు వానిని
గూడ మనరుచికిఁ దగినట్లు మార్చుటకు పూనుకొంటిమేని మనవ్య
ప్రియత్వపుదెబ్బ కేప్రాచీనమహాకవియును తట్టుకోలేఁడు! కనుక కళా
పాసకులుపయోగించిన పరికరముల యంతస్తును మీఱి లోఁతుకు దిగి
వారి యాధ్యాత్మికవృత్తులను గ్రహించి యనుభవించుటయే కళారసికుల
ప్రయత్నము గావలయును.

తాళ్ళపాకవారుపయోగించిన రాగములనేకములిప్పుడు వాడు
కలో లేవని చెప్పితిని. కాని దేశాక్షి, సామంతము మొదలగు కొన్ని
రాగముల స్వరూపము ఇంకను పూర్తిగా అంతరించలేదు. క్వాచిత్క
ముగా నున్న లక్ష్యములను లక్షణగ్రంథములను బట్టి, స్వరసంచార
స్వరూపమును బట్టి, వాని వ్యక్తిని నిలుపవచ్చునని నానమ్మిక. ఇది
గాక ఇప్పుడొకొక్కవగా వాడుకలో ఉండు రాగములస్వరూపముగూడ
వట్టి జన్యజనకస్వరూపముల, ఆరోహణావరోహణముల మెట్టును
దాఁటి, స్వరసంవాదములు, చతుష్కముల (స—మ, ప—స, మ—ని)
పరస్పర సాంగత్యము, వివాదానువాదములు, సిద్ధమైన సంకేతము,
చారిత్రిక పరిణామము, - మొదలగు తత్త్వములను బట్టి నిర్ణయింపవలసి
యున్నది. ఈ సంపుటమందలి రాగములకీదృష్టితో కొంతస్వరూప
నిర్వచనము చేయఁ బ్రయత్నించినాను. అనుభవముగల రసిక విద్వాం
సులు నానిర్వచనమువిలువను నిర్ణయింపఁగలరు.

ఇందుపయోగించిన తాళములుగాని, స్వరపటిచి వ్రాయు పద్ధతి గాని ఇప్పటి సంగీతవిద్యార్థులందటికిని పరిచితములైన సామాన్యవిషయములే. అట్టతాళమును 3—ర, 3—ర గా విభజించి, జంపెతాళమును ౨—3, ౨—3 గా పంచి 'చాపు' తాళముగా వేసి కీర్తనలు పాడునట్టి పద్ధతి చాలానాళ్ళుగా వచ్చుచున్నది. చిట్ట వ్రాయుటలో మాత్రా సంఖ్యను ఆవర్తముల ఆద్యంతములను స్పష్టముగా వివరించి చూపితిని గాన దానికి విరోధములేక యెట్లైనను తాళమును వేసికొని పాడవచ్చును.

మొత్తముమీఁద తాళ్ళపాకవారి రచనలు అర్థభావప్రధానములైనవి. త్యాగరాజ దీక్షితాదులవానివలె నాదరచనాప్రధానములు కావు. కనుక గాయకులు ఆదృష్టితో సాధించి పాడిరేని తప్పక సభ్యుల నాకర్షింపఁగలరని నానమ్మిక. దానికై పదములకు లఘుటీక కూడ చేర్పఁబడినది.

భగవన్నామములకు అష్టోత్తరశతమొక పవిత్రసంఖ్యగా పెద్దలంద అంగీకరించినారు. సంపుటము చేతికదనుగానుండవలెనని దానిసగముగా ౫౨ కృతులను ఇప్పుడు ప్రకటించుటయైనది. * సంకీర్తనలను యథారుచిగా యథానుకూలముగా ఏరుకొన్నాను. అన్నమాచార్యులవే యెక్కువగా, పెదతిరుమమలాచార్యులవి కొలఁదిగా అధ్యాత్మశృంగారసంకీర్తనలు రెండును ఇందు గ్రహింపఁబడినవి. శ్రీవేంకటేశ్వరుల సంకల్పాధీనముగా ముందు రెండవసంపుటముగా మరి ౫౨ సంకీర్తనలు త్వరలో ప్రకటించునాశ గలదు.

నిరుద్యోగిగానున్న నన్ను ప్రణయగౌరవపాశములతో మైసూరినుండి శ్రీ శ్రీనివాసుని సన్నిధికి పట్టి తెప్పించి, స్థానమానములు

---

* ఉన్నవి ౫౨ కీర్తనలే యైనను ౧౯-వ సంఖ్య ౨౦ గా పొరపాటున పడి లెక్కింపు ౫౫ దాఁక అట్లే అనువర్తించినది చదువరులు సవరించుకోఁ బ్రార్థితులు.

కల్పించి, వలసినయనుకూలములు స్వతంత్రమునిచ్చి, నాచే వీనిని వ్రాయించి, పాడించి విని నిస్సంకోచముగా ఆనందమును వెలువఱిచి, ఈ పాటలముద్రణ ప్రకటనములందు అసాధారణమైన అభినివేశమును ఆత్రమును జూపుచున్న తిరుమలతిరుపతిదేవాలయముల ప్రధాన కార్య నిర్వాహకులగు శ్రీ చెలికాని అన్నారావుగారి నిర్హేతుకవిశ్వాసము నేను మోయలేని బరువు. నాపేరనున్న యీ కైంకర్యము నిజముగా వారిదే. శ్రీ వేంకటేశ్వరుఁడు దీనినంగీకరించి వారినను గ్రహించుఁగాక !

చాల చిక్కుపనియైన యీ ముద్రణకార్యమును ఎంతోఓర్పుతో అభినివేశముతో ఇంతయందముగానెరవేర్చిన తిరుమలతిరుపతిదేవస్థాన ముద్రాశాలవారికి నాహార్దమైన అభినందనములు.

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
తిరుపతి ప్రాచ్యపరిశోధనశాలలో సంగీత వాఙ్మయ పరిశోధకుఁడు

తిరుపతి
నందన సం॥ మార్గశీర్షబహుళ
ద్వాదశి. భానువారము
(13–12–1952)

శ్రీ

తాళ్ళపాకపాటలు

ఈసంపుటములోని పదములకాధారమైన రాగములకు అకారాది క్రమమున లక్షణవివరణము.

౧. ఆహిరి

దీనికి ప్రాచీననామము 'ఆభీరి' అని కానవచ్చుచున్నది. మతంగుని 'బృహద్దేశి' లో ఇది గ్రామరాగములలో నొకటైన మాలవకైశికరాగమునకు 'భాష' గా స్వీకరింపఁబడినది. 'భాష' అనగా మాండలికమైన, లేక ఒకజాతికి చేరిన మార్పుగల రాగము. ఆభీరులు గొల్లవారు. వారు శాస్త్రీయమైన మాలవకైశికరాగమును కొన్నిమార్పులు చేర్పులుచేసి వాడుచుండిరి గాఁబోలు. కనుకనే అది "ఆభీరి" యైనది. దానిప్రాకృతరూపము "ఆహీరి". ఆహిరి, అహరి అనుపములును గలవు. శబ్దరూపమువలె రాగస్వరూపముకూడ ఎన్నోతీరుల మారినది. ఆ అసలు 'ఆభీరి' కూడ 'అభేరి' అనుమార్పుతో ఇంకను నిలిచియున్నది. త్యాగయ్యగారి 'నగుమోము' అనుకృతి యీ 'అభేరి' రాగమును పట్టుకొన్నది.

ఆహిరి సంపూర్ణరాగము. అనఁగా సప్తస్వరములు మాత్రమేకాక వాని వికారములగు ఇతర స్వరములన్నియును, ఒకతీవ్రమధ్యమముతప్ప, ఇంకు ప్రయోగింపఁబడును. కనుకనే దీనిని ఏమేళములో చేర్పవలయునన్న విషయములో ఎన్నో భిన్నాభిప్రాయములు బయలుదేరినవి. రామామాత్యుని దృష్టిలో తీవ్రఋషభము, సాధారణగాంధారము, శుద్ధమధ్యమము, కోమలధైవతము, తీవ్రతరనిషాదము, షడ్జపంచమములును ఈ రాగములో ప్రధానముగాఁ గానవచ్చినవి. కనుక ఈరాగమునే మేళముగా అతఁడు గ్రహించెను. గోవిందదీక్షితుఁడు, వెంకటమఖియును ఇట్లే స్వీకరించిరను నిషాదమును కాకలిగా గ్రహించిరి. కాని వెంకటమఖియే రచించినట్లు చెప్పఁబడు రాగలక్షణాను బంధములో ఇది రీతిగౌళ (నఠభైరవి) మేళములో చేర్పఁబడినది. అనఁగా నిషాదము కైశికిగానే ముఖ్యముగా గ్రహింపవలెననుట. ఇట్లే ఇందలిఋషభమును కోమలముగానే స్వీకరించి కొందఱు తోడిమేళమున చేర్చిరి. మఱికొందరు గాంధారము

శీఘ్రముగానే వినవచ్చుట గ్రహించి వక్కళాభరణ మేళమున కలిపిరి. మొత్తముమీఁద నిష్కర్షగా లక్షణము నిర్వచింప సాధ్యముగాని రాగములలో ఇది ప్రధానముగాఁ గానవచ్చుచున్నది.

కాని త్యాగరాజు, దీక్షితులు మొదలగు ఆధునిక వాగ్గేయకారుల లక్ష్యములు సాంప్రదాయికముగా పాడునట్టి పద్ధతినిబట్టి యిప్పటికి దీనిని ఒక స్థూలలక్షణమునకు లోపఱుపవచ్చును. 'సంగీతసంప్రదాయప్రదర్శిని' లో సుబ్బరామదీక్షితులు చేసిరి దాని ప్రకారమే యీ లక్షణ వివృతి :—

స రి స గ మ ప ధ ని స - స ని ధ ప మ గ రి స

అని సామాన్యముగా ఆరోహావరోహములు. సరిస అను ప్రయోగము చూపుట చేత ఋషభమెక్కువగా షడ్జమునాశ్రయించియే కోమలముగా ధ్వనించుననుట సూచితము. దానిని కంపితగమకముతో స రి స రి స రి అన్నట్లు తప్ప స్వస్థానమున శుద్ధముగా పట్టరాదనుట. గాంధారమును దీర్ఘముగా, మధ్యమముతో చేర్చి కంపితగమకముతో పలికించవలయును. అట్లుచేయునపుడు సాధారణముగాను అంతరముగాను అది ధ్వనించును. మధ్యమము షడ్జపంచమములవలె ప్రధానస్వరమై స్వస్థానమున స్ఫురింపవలసినది. ధైవతము ఆరోహణములో దుర్బలమైన అనువాది; నిషాదమును అందుకొనుటకుమాత్రము పనికివచ్చును. కనుక 'ప ధ ని' అన్నప్పుడు శుద్ధముగాను చతుశ్శ్రుతిగాను యథాసంభవముగా స్ఫురించును. ఈ రాగమునకు స్వరూపమునిచ్చు స్వరము నిషాదమే ఆరోహణములో 'ప ధ నీ స' అన్నప్పుడు షడ్జముతోచేరి ఆస్వరము ఊగుచు, కైశికి, కాకలి మాత్రమే కాక చ్యుతషడ్జముగాను పలుకవలసి యుండును. అవరోహణములో 'సా ని ధా ప' అన్నప్పుడు 'సా ని నీ ధ ధ ని ధా ప' అని స్పష్టమైన కైశికిస్వరూపమును మున్నిడుకొని పలుకును. అప్పుడు 'ధ ని' లోని ధైవతము కోమలముగాఁగాని చతుశ్శ్రుతిగాఁగాని స్ఫురించవచ్చును 'ధ ప' అన్నప్పుడు మాత్రము శుద్ధమే రిగధస స్వరములలో ఏది గాని షడ్జపంచమ మధ్యమములలో దేనిలోనైనను విశ్రాంతి పుచ్చుకొనవలసినదే తప్ప స్వతంత్రముగా విన్యాసస్వరము కాఁగూడదు. ప మ గా రీ అని దిగునప్పుడు గాంధారము మధ్యమమును తాఁకి ఋషభమునకు దిగును. రిస్వరము షడ్జాశ్రితముగానే తూఁగి దిగును. చతుశ్శ్రుతి ఋషభమునకు ఈ రాగస్వరూపములో చోటు కల్పించుటయే గొప్పచిక్కు. 'ప ధ ని స' అను సంచారములో భంగము సంవాదమునుబట్టి తీవ్రర్షభము

న్ఫురించవచ్చును. అట్లే 'ప ధ ని స రి' అను నడకలో ధైవతమున తీవ్రముగా చూపి ఋషభమునుగూడ ధైవతసంవాదధగ్మముచేత మీదికెత్తవచ్చును. 'ఈ రాగము అనుభవవేద్యము' అన్న సుబ్బరామదీక్షితులమాట గమనింపదగినది. పార్శ్వనాథుడు దీనిని 'గరిహీనః' అనియెను!

౨. కన్నడగౌళ

దాక్షిణాత్య సంగీతపద్ధతిలో కన్నడ-కర్ణాట శబ్దములతో గూడిన రాగములనేకములు వెలసినవి. భరతమునికాలములో 'ఆంధ్రి' ప్రసిద్ధముగా జాతిరాగమైయుండెను; గాని తరువాత కర్ణాటులసంబంధమునే రాగనామము లెక్కువగా సూచించును. అసలీపద్ధతికే నేటికి కర్ణాటకపద్ధతి అనుపేరువచ్చినదిగదా. మతంగుని కాలమందు కర్ణాటరాగములగలదు. కర్ణాటకమును ప్రత్యేకమేళముగా తరువాతివారు గ్రహించిరి. అది యిప్పటి హరికాంభోజికి, ఖరహరప్రియకు, మధ్యవర్తిగా ఉండియుండునని పండితులూహించుచున్నారు. ఇట్లే గౌడపద్ధతియొకటి ఈ సంప్రదాయములో కలిసినది. కర్ణాటకమేళమును గౌడులు వాడుకొనుచుండిరీతియే కర్ణాటగౌళ-కన్నడగౌళ-కావచ్చును. ఈ రాగము 'ఉత్కలానామతిప్రియః' అని రామామాత్యుడు చెప్పెను. పార్శ్వనాథుడు 'ప్రతాపరాజు' దీనిని సృజించినట్లు చెప్పెను. ఓడ్రదేశపు 'ప్రతాప' నామముగల రాజులలో ఎవరో దీనిని ఎక్కువ ప్రచారమునకు తెచ్చినట్లు మనమూహింపవచ్చును. వెంకటముఖి-గౌళ కేదారగౌళ, ఛాయాగౌళ, రీతిగౌళ, పూర్వగౌళ, నారాయణగౌళ, కన్నడగౌళ - అని సప్తగౌళలను పేరొక్కొన్నాడు.

దీని స్వరూపమునుగూర్చి పలు మతభేదములు గలవు. రామామాత్యుడు షడ్జ మధ్యమ పంచమములు శుద్ధములు, ఋషభము షట్శ్రుతి, ధైవతము పంచశ్రుతి, కైశికి నిషాదము, తీవ్రతరగాంధారమును దీనియందు వచ్చునన్నాడు. నిషాదము కాకలి, ధైవతము షట్శ్రుతిగానుండవలెనని గోవిందదీక్షితుని మతము. అతనికుమారుడు వెంకటి మఖి రిధలు రెండును పంచశ్రుతులేయని, గనిలు సాధారణ కైశికులేయని ఇంకను సవరించినాడు. ఇక స్వరక్రమములో రామామాత్యుడును వెంకటమఖియు, ఆరోహములో క్వచిత్తుగా మధ్యమమును వదలవలెనన్నారు. తక్కినవప్పుడు సంపూర్ణస్వర సంచారము.

కాని యిప్పుడట్లులేదు. త్యాగయ్యగారి 'ఓరచూపు' 'సోగనుజూడ' అను కీర్తనలలో ఈరాగము ఖరహరప్రియ రాగజన్యమై, స రి గ మ ప ని స - స ని ధ ప మ

గ స _ ధ మ పా మ్ము, అను సంచారముతో వెలసినది. ముత్తుస్వామిదీక్షితుల 'నీలో త్పలాంబికయా' అను కీర్తనలోను ఇట్లే. కనుక ఆమార్గమునే ఆశ్రయించి, గ రి గ, ని ధ ని, ధ ని ప, స ని ప ఇత్యాది విశేషప్రయోగముల నంగీకరించి ఇప్పటిపండి తులు పాడుచున్నారు. 'గ సా' అను పూర్వాంగమునకు సంవాదిగా 'ని పా' అని యుత్తరాంగములో ప్రయోగించినను, 'రి గ మా' కు స రి గా 'ధ ని సా' అని ప్రయోగించినను రాగస్వరూపము చెడదు. 'గ పా' అను మధ్యమము వదలిన ప్రయోగము పూర్వముండినది, రాగమంపలి తక్కినవడకలతో సంవాదము లేమిచే అంతరించినది. గ _ మ _ ని స్వరములు ప్రాయశః శుద్ధముగా జంటలుగా ప్రయో గించుట రాగస్ఫూర్తినిచ్చును. రిషభధైవతస్వరములలో విన్యాసము చేయరాదు.

3. కాంభోజి

తెలుఁగువారికి విశేషించి ప్రియమైనరాగము. రామరాజభూషణుఁడు _ సంగీత కళారహస్యనిధి _ గిరికాదేవి విరహవేదన విలాపములో దీని మార్దవదైన్యాదిభావములను చవిచూచినవాఁడు. దీని 'గాంభీర్యము' నకు మరులై కవిచౌడప్ప ఇంతటిపెంకొకటి లేదన్నాఁడు. కర్ణాటగాయకులందఱును దీనిని గ్రహించి పెంచినారు. కాని తెలుఁగు వారిదే ఒక విశిష్టపద్ధతి యీరాగమున:దు ఉండినట్టున్నది. తాళ్ళపాకవారిపదాలలో కొన్ని 'తెలుఁగుకాంభోజి' వి ఉన్నవి. అన్నమాచార్యులకు సమకాలీనుఁడో ఇంచుక పూర్వుఁడో అయిన 'నిజగుణశివయోగి' తన 'కైవల్యపద్ధతి' అను కన్నడ పాటలగ్రంథములో ఈరాగము నుపయోగించుకొన్నాఁడు. ఇచ్చపు తెలుఁగుజాతి వారగు 'ఎరుకల' వారు దీనిని ప్రత్యేకముగా అనుగ్రహింపఁగా 'ఎరుకలకాంభోజి' సిద్ధమైనది. 'తెలుఁగుకాంభోజి' అదే కాఁగలదు. 'ఎరుకల'కు అర్థము తెలియక అనాంధ్రవిద్వాంసులు దానిని 'యదుకుల' గా సంస్కరించుకొన్నారు. ఇప్పుడదే పేరు దానికి నిలిచినది, అర్థము లేకున్నను అందమున్నది గనుక. హిందూస్తానీవారి 'తిలక్ కామోద్' దాని వేషాంతరమే _ నామరూపములలో. అందలి 'తిలక్' మూలమైన 'తెలుగు' ను స్పష్టముగా సూచించుచున్నది.

ప్రాచీనరాగము. మతంగుని 'బృహద్దేశి'లో, పాల్కురికి సోమన్న 'బసవపురాణ' మందలి రాగపట్టిక లో, పార్శ్వనాథుని 'సంగీతసమయసారము'లో దీనియుల్లేఖము కలదు. రామామాత్యుని లక్షణములో దీని స్వరూపము కొంత స్పష్టపడినది. అతని మతమున ఇదొక మేళరాగము. పంచశ్రుతులుగల రి _ ధలు, అంతరగాంధారకాకలీ నిషాదములు, శుద్ధ స _ మ _ ప స్వరాలును గలది. ఆరోహణమున మధ్యమ నిషాదస్వర

ములు విడువవలసినవి. అనఁగా ‘సరిగపధస _ సనిధపమగరిస’ అని సంచారము. అప్పటికది ఇప్పటి బిలహరి రాగమగును. సోమనాథుఁడు ఇవే స్వరాలుగల యీమేళమే పేర్కొని నిషాదమునుమాత్రము వికల్పముగా వర్జించవచ్చుననున్నాఁడు. కాని అతఁడిచ్చిన లక్ష్యములో నిషాదమును పూర్తిగా వదలినదేకాక ‘రిమగరి’ అను సంచారమే చూపినాఁడు! ఈరాగమున నిషాదము కాకలి యని చెప్పినందుకు రామామాత్యునిని వెంకటమఖి చెడఁదిట్టినాఁడు. నిజముచూడఁబోయినచో వెంకటమఖి అమాత్యునిని ఖండించుటకే గ్రంథము వ్రాసినాఁడనవలసియున్నది. అదిమొదలు నేటివఱకును కైశికినిషాదమే ఈరాగమందు నెలకొన్నది. ‘సనిపా’ అను ప్రయోగమునందు నిన్నమొన్నటిదాఁక వినవచ్చుచుండిన ఆయింత కాకలికూడ వెంకటమఖిగారి మేళ శాస్త్రోక్తమునకు వెఱచి అంతర్ధానమైపోయినది.

వస్తుస్థితిని విచారించితిమేని ఇందలి నిషాదము కైశికియుఁగాదు, కాకలియుఁగాదు. ఆస్వరము ఈరాగమున ఆరోహణములో వర్జ్యమై అవరోహణమందు కేవలము అనువాదిగామాత్రము మొగముచూపుచున్నది. కనుక దానికి నిలుకడయైన స్వరూపము లేదు. ‘ధనిదా’ అన్నప్పుడు కైశికికి తక్కువగాను ‘సనిపా’ అన్నప్పుడు కాకలికి ఎక్కువగాను పలుకును ‘సనీధా’ అని యూడ్చిపట్టినప్పుడు కూడ నిషాదము ప్రాయికముగా సాఁనిధ అనియే స్ఫురించును. కనుక నే అవరోహక్రమములోను _ సధాప సధప అను ప్రయోగములు ఈరాగములో వచ్చును.

నిషాదమువలెనే దీనిమధ్యమముకూడ చాల శ్రద్ధతో గమనింపవలసినది. దాని వలె ఇదికూడ ఆరోహణమున లేదన్నారు ప్రాచీనులు. నిషాదము షడ్జమునకో ధైవత మునకో అంటుకొనియే వడిచినట్లు, మధ్యమము పంచమమునో గాంధారమునో ఆశ్రయించుకొనియే తోఁచును. గమా అన్నప్పుడు కొంచెము తక్కువగాను, గమా అన్న చోట ‘గగపాపమ’ అన్నరీతిగా పంచమనాదరేఖకు కడవటి చుక్కగాను మధ్యమము తోఁచవలసియుండును. కనుక నే _ మగపాధా _ సరిగపాపమపాధా _ ఇట్లు మధ్యమమును లంఘించు ప్రయోగములు ఈరాగమునకు జీవములైనవి. షడ్జముతో శుద్ధసంవాదముగల మధ్యమమును ఎక్కువగా వాడుట ఈరాగమును చెఱుచును. ఋషభము గూడ దీనివలె స్థిరస్వరూపములేని అనువాదిస్వరమే. కనుక నే రిగసా, మగసా ఇత్యాది ప్రయోగాలు. సరీ అను ప్రయోగము సపాఁగరీ అనియే

న్ఘరించును. రి - మ - ని స్వరాలలో విన్యాసము చేయరాదు. ప - గ - ధలు జీవస్వరములు. కాంబోధి, కాంభోది, కాంబోది, కామోది, కామోదరి అనిరును రూపములున్నవి

౮. కేదారగౌళ

రాగమంత ప్రాచీనము కాదు. మతంగుఁడు, పాల్కురికిసోమఁడు, రఁగ్న కరకర్త శార్ఙ్గదేవుఁడు, పార్శ్వనాథుఁడు మొదలగువారు దీనినెత్తలేదు. అన్నమాచార్యులకాలముదే దీనికెక్కువ ప్రచారమున్నట్టుతోఁపదు. ఈరాగములో అతని కృతులు చాల మితములు. రామామాత్యుఁడు దీనిని లక్షించివాఁడు. రి - ధలు పంచశ్రుతులని, గ - ని స్వరాలు తీవ్రతరములని, స - మ - పలు శుద్ధములని చెప్పి అతఁడు కాంభోజిమేళమునకంటె భిన్నమైన స్వతంత్రమేళముగా దీనిని గ్రహించెను. గోవింద దీక్షితుఁడును కాంభోజి - కేదారగౌళలు రెంటికిని స్వరములొకతీరుగానే చెప్పినను రెండును భిన్నమేళములుగా గ్రహించినాఁడు! ఇద్దఱును ఇది సంపూర్ణమనిమాత్రము చెప్పిరి కాని విశేషమేమియు తెల్పలేదు. వెంకటమఖి తండ్రిమతమునుదాసించి, కేదారగౌళమునే మేళముగా గ్రహించి కాంభోజినఁదులో కలిపెను. కాని అతఁడును దీనిని వివరింపలేదు. అతనిపేరిటి అనుబంధగ్రంథమునమాత్రము ఈరాగమునకు ఆరోహణమున గ - ధలు వర్జ్యములని చెప్పఁబడియె. అవరోహము సంపూర్ణము.

ఇప్పటికిదే స్థూలలక్షణము. కొంత సూక్ష్మముగా విచారించినచో ఈ విశేషములు తేలును—

ఋషభము స్వస్థానమున శుద్ధముగా నిలువక ఁప్పుడును మీఁదిగాంధారస్థానము వరకును తూఁగుచుండును. దానితో సంవాదమునకై తరువాతి స్వరము మధ్యమము గూడ పంచమస్థానమువఱకును తిరుగాడుచుండునే కాని శుద్ధముగా నిలువదు. మపనీ పనీసా అన్నప్పుడు నిషాదముగూడా షడ్జమునాశ్రయించుకొనియే ఁతూఁగును. అనఁగా ఆన్నిసంచారములందును ఋషభమునకు గాంధారము, మధ్యమమునకు పంచమము, నిషాదమునకు షడ్జము ఊతఁగా నుండుననుమాట. ఇట్టి గాంధారముగూడ మధ్యమము తోడ్పాటుతోనే నడచును. ధైవతము వట్టి అనువాది స్వరము. ఆరోహములో అది లేదు. అవరోహములో దానిని వదలఁగూడదుగాని దానినిడ్చికాని నిలిపికాని పట్టరాదు. గాంధారము గూడ ధైవతమువలెనే దీని ఆరోహణమున లేకున్నను అవరోహమందు దానికంటె ప్రాధాన్యమెక్కువ సంపాదించుకొన్నది. ఋషభము తానుప్రక్కకు తొలఁగి దానికి చోటుచేయును. మగస - రిగస ఇటు ప్రయోగించుట రక్తిప్రదము.

స - రి - మ - ని స్వరములలో దేనియందైనను విన్యాసము చేయవచ్చును. ఈవిషయ
ములను గమనించిపాడినచో నారాయణగౌళ, నుగటి రాగములచ్ఛాయలను రానీయక
ఈరాగమునకు స్వతంత్రస్వరూపము నీయవచ్చును.

౫. గౌళ

'సప్తగౌళల' మాట వెనుకనే చెప్పఁబడినది. వానిలో చేఁతనివి గౌళిపంతు
గౌడసారంగ మొదలగునవి మతికొన్నిరాగాలు గలవు. ఇవి కర్ణాటకపద్ధతిలో
గౌడదేశమువారికిఁగల విశిష్టసంబంధమును సూచించుఁగు. అతిప్రాచీనకాలమందె
శుద్ధ, భిన్న, గౌడి, వేసర, సాధారణి - అను ఐదువిధములు పాటలలో లక్షితములు.
వానిలో 'గౌడి' గడ్డమును ఎదకానించుకొని ఓ - హో యను నక్షరములమూలాన
త్రిస్థానస్వరములను గంభీరముగా గాఢముగా గమకసహితముగా పాడునట్టిపద్ధతి
యన్నారు లాక్షణికులు. కావ్యపద్ధతియందును వైదర్భి, గౌడి, పాంచాలి, అను మూఁడు
రీతులు ప్రసిద్ధములే కదా! 'గౌళ' రాగముగూడ 'కర్ణాట' రాగమువలెనే ఎన్నో
మార్పులు కాలక్రమమున చెందినది.

ఇప్పటి గౌళ మాళవగౌళమేళమందు జన్యము. ధైవతము వర్జ్యము. ఆరోహమున
గాంధారములేదు. అవరోహమందు వక్రముగా ఆదివచ్చును; 'మరిగమరిస', 'గామ
రిస', 'పమగమరిగమరి' ఇత్యాది. ఈరాగమందలి ఋషభమునకును మధ్యమమునకును
గలసంవాదము షడ్జ - అంతరగాంధారముల సంవాదము వంటిది. కనుక రి - మ లను
స్వస్థానమునందే శుద్ధముగా పట్టుట చాల రక్తిహేతువగును. ఆరోహమందు గాం
ధారము లేదు గనుక దానితో సంవాదియైన కాకలినిషాదము స్వస్థానమున నిలువక
షడ్జమునాశ్రయించియే కదలుమండును. స - మ - ప స్వరములు విన్యాసస్థానములు.
రి - నిలు గూడ కావచ్చును. గాంధారము కారాదు.

ఘన, నయ, దేశ్యములని రాగలను మూఁడు తెగలుగా ప్రాచీనులు విభజించిరి.
నాటి, గౌళ, ఆరభి, వరాళి, శ్రీ, బౌళి, మాళవశ్రీ, రీతిగౌళ, లను ఎనిమిదింటిని ఘన
రాగములనుట వాడుక. కేదార, నాటకురంజి, సారంగ మొదలగు మతికొన్నిటిని
ఈగుంపులో చేర్చుట కలదు. పౌరుషభావప్రధానమై గాంభీర్యమును వెలువఱుచుట
ఘనరాగపద్ధతి. నిజముచూడఁబోయినచో ఏరాగమునైనను ఘనముగా పాడవచ్చును.
అట్లు చేయుటకు ముఖ్యముగుపద్ధతులు ప్రధానజీవస్వరములను పునరుక్తి - నస, రిరిరి, గగ
మమమమ ఇత్యాది - చేయుట, ద్రుతవిలంబితములకంటె మధ్యలయమునెక్కువగా
ఆశ్రయించుట, మంద్రమధ్యస్థానములలో నాభినుండి నాదమును ఓజస్వినిగా వెలువరిం
చుట, ఇత్యాదులు.

౬. దేవగాంధారి (దేశీయ)

దేవగాంధారి అనుపేర మూడు భిన్నరాగములున్నవి. ఒకటి ప్రాచీన గ్రంథములలో శ్రీరాగమేళమందు - ఇప్పటి ఖరహరప్రియయందు - జన్యమైనది. గోవిందదీక్షితుడు, వెంకటముఖి, రామామాత్యుడు దీనిని పేర్కొన్నారు గాని వివరించలేదు. పాల్కురికి సోమని పట్టిలో ఇది లేదు. సంగీతసారామృతమున తులజామహారాజు దీని ఆరోహమందు రిషభధైవతవర్జముగా అవరోహమందు సంపూర్ణముగా లక్షించినాడు. సుబ్బరామదీక్షితులు దానిని అనువదించి కొన్ని లక్ష్యము లిచ్చినాడు. సోమనాథుడు మాళవగౌళమేళజన్యముగా ఈపేరిరాగమును పేర్కొని 'స రి మ ప ధ ని స - స ని ధ ప మ గ రి స' అను క్రమముతో లక్ష్యవివరణము చేసినాడు.

ఇప్పటి వాడుకయందలి దేవగాంధారి శంకరాభరణ మేళమున జనించినది. ఎక్కుటలో గ - ని స్వరములు లేవు. దిగుడు సంపూర్ణము. మేళమును మార్చి కొన్నచో సోమనాథుని దేవగాంధారి యిదే యగును. త్యాగయ్యగారి కాలమునుండియే దీనికి వ్యాప్తి యొక్కినది కాని ముందిది లేదనుటకు వీలులేదు. 'వేముకతో నడచుకొన్న' అను శ్రేత్రయ్య పదము ఈ రాగమందే పాడుదురు. ఈ సంపుట మందలి త్యాగరాజవారి పదములు రెండును ఈ రాగమందే పొడిగింపబడినవి.

ఈ దేవగాంధారికిని ఆరభికిని ఎగుడు దిగుడు సంచార మొకటిగానే యున్నను విశేషము చాలగలదు. ఆరభిది మధ్యమకాలప్రధానమైన గతి. దీనిది విలంబ ప్రధానమైనది. దానిలో గాంధార నిషాదములు ఉన్నను లేనట్లు మ - స లను ఆశ్రయించుకొని నడుచును. దీనిలో నిషాదము షడ్జము నాశ్రయించి తీవ్రతరముగాను ధైవతము నూతగొని కోమలతరముగాను స్పష్టముగా - సా ని స ని సా స ధా ని ధ ని ధా ని ప అన్న రీతిని - గోచరించును. ధైవతము ఆరభియందువలె శుద్ధముగా నుండక, ఆరోహణమున పైషడ్జముదాక 'మ ప స ధా దా' ఇట్లు వాలి తూగుచు, దిగునప్పుడు కోమలనిషాదమును గూడ కలుపుకొని పాడును. గాంధారము స్వస్థానమున నిలువక మధ్యమమును కోమలముగా వెంటదీసికొనుచునే ఋషభమునకు దిగును. 'మ గా రి' అన్న నడక 'మ గ మ గ మ గ మ రి' అనియే చెల్లును. మధ్యమముగూడ పంచమము తోనో గాంధారముతోనో చేరియే వ్యాపించును. రిషభము శుద్ధముగానుండక

ఖండితముతోనే రాణించును. ఇందు శుద్ధముగా దీర్ఘముగా కాకలి నిషాదమును పట్టి చూపుట చౌకరకపు రచన. శుద్ధకాకలియు నట్టిదే. స - రి - ప - ధ స్వరములు రాగవిన్యాసస్థానములు.

ప మ ధా ని స రీ స ని స ధా - ఇత్యాది ప్రయోగములు గలవు. స్వరాక్షర ముల దృష్టినిదాఁటి నాదభావములనెఱిఁగి పాడివలసినరాగము.

౭. దేశాక్షి

గ్రామ జాతిరాగములు అంతరించిన తరువాత వచ్చిన 'రాగాంగ' రాగము లలో 'దేశాఖ్య' ఒకటిగా శార్ఙ్గదేవుఁడును పార్శ్వనాథుఁడును పేర్కొన్నారు. అదే తరువాత భాషాపరిణామమునుబొంది 'దేశాక్షి' గా మాఱినదని యూహింప వచ్చును ; 'కామాఖ్య' అను శబ్దమే 'కామాక్షి' గా పరిణమించినట్లు. 'దేసాక్షి' అనియు లేకులందలి రూపము.

పాల్కురికి సోముఁడు దీనినెత్తలేదు. మతంగుఁడును ఎత్తలేదు. రామామాత్య గోవిందదీక్షిత వెంకటమఖి సోమనాథులు దీనిని ఒక జేవిధముగా లక్షించినారు. అంద అును దీనిని ప్రత్యేకమేళముగా గ్రహించిరి. స, ష - రి, అం - గా, శు - మ, ప, చ - ధ, కా - ని, స్వరములుగలది. రామామాత్య సోమనాథులు దీని గాంధారమును నిషాదమును తీవ్రతమముగా - అనఁగా మృదుమధ్యమమని - లక్షించిరి. కాని వీరెవరును దీని ఇతరస్వరూపములను వివరించలేదు. వెంకటమఖి రచించినదని చెప్పఁబడు రాగ లక్షణానుబంధములో దీనికి ఆరోహమున రి - ని స్వరములును అవరోహమందు గాంధా రమును లేవని చెప్పఁబడినది. దానినే మఱికొంత సవరించుచు సుబ్బరామదీక్షితులు 'స మ గ ప ధ స - స ని ధ స ని ప మ రి స' అను సంచారము తేల్చెను. వెంకట మఖి రచించిఁదని ఆయన చూపిన తానమున, మ మ ప ప, ప మ గ మ మ ప, రి స ని స్న స - ఇట్టి విశేషప్రయోగములు గలవు. ముత్తుస్వామిదీక్షితులు ఈరాగములో రచించినకీర్తనలో 'శూలిని' అని రాగనామము ముద్రించెను. 'కనకాంగి' మొద లగు ౭౨ మేళములలో ఈ 'శూలిని' 34-వ మేళసంఖ్యను సూచించునామమై నిలి చినది. అందు త్యాగయ్యగారు రచించిన 'ప్రాణనాథ' అనుకృతిని నేనెఱిఁగిన ప్రాచీనులందఱు శంకరాభరణమందే పాడుచుండిరి. ఈరాగమును నిర్వహించుట యందలి కష్టమును ఆ విషయము సూచించును. కాలక్రమమున 'బిలహరి' రాగము నెలకొని, ఇందలి ఋషభమును తీవ్రతను తగ్గించి ఉపయోగించుచు ఈరాగమును క్రుంగివేసి

ఉన్నది. ఇప్పటి 'బిలహరి' లో ఇంకను ఆషడ్రుతిఋషభచ్ఛాయ ఉండడాన్నియున్న పనుట నూక్ష్మముగా గమనింపవచ్చును.

కాని ఈరాగమునకే ప్రత్యేకస్వరూపమున్నది. ప మ రీ, మ మ ప ప మ రీ, స ని ని స ని ప ప మ ధ ప ప మ రీ, మ గ ప ధ స ని పా — ఇత్యాదిప్రయోగములతో దీనిస్వరూపమును తెలుపబడుచున్నది. ప్రాతఃకాలపురాగముగా దీనిని ప్రాచీనులు గ్రహించియుండిరి. దీనిని కాఁజేసిన 'బిలహరి' కి ఇప్పుడాస్థానము లభించినది.

౮. ధన్యాసి

ధనశ్రీ, ధన్యాశి, ధన్యాకా, ధనాశికా, ధన్నాసి, ధనాసరి, దనాసరి - అని కూడ దీనిని పేరొక్కొన్నారు. ప్రాచీన రాగాంగరాగములలో నొక్కటిగా దీనిని శార్ఙ్గదేవుఁడు గ్రహించినాడు. లక్షణము స్పష్టముగాలేదు. గాంధారపంచమము లల్పములన్నాఁడు. అది యిప్పటి లక్ష్యములకెల్ల విరుద్ధము. రామామాత్యుఁడు 'బహుళో రిధ వర్జిత:' అని లక్షించుట ఇప్పటికి కొంతయనుకూలించునుగాని, అతఁడు దీనిని శ్రీరాగమేళమునందు చేర్చుటచేత రి - ధ లు, వచ్చినప్పుడు, తీవ్రములై ఇప్పటి ధన్యాసి కాకపోవును. గోవిందదీక్షితుఁడు దీనిని శ్రీరాగమేళమందే వేసి రి - ధ లను పూర్తిగా వర్జించి ఔడవరాగముగా లక్షించి 'ఇదివైణిక సంప్రదాయము' అన్నాఁడు. కుమారుఁడు తండ్రినతువదించినాఁడు. కాని అతని పేరిటి రాగలక్షణానుబంధమున శ్రీరాగజన్యమై రి - ధ త్యక్తమైన ఔడుపరాగము 'శుద్ధధన్యాసి' యాయను, రీతిగౌళ (నఠభైరవి) మేళజన్యమై ఆరోహణమందుమాత్రము రి - ధ లను విడిచినది 'ధన్యాసి' అనియు కొంతసవరణ వచ్చినది. దీనిచేత అవరోహణమందు ఆప్పుడున్న శుద్ధధైవతము బ్రతికినదిగాని, చతుశ్రుతి ఋషభము గొంతుపట్టుకొనుచున్నది. సోమనాథుని మతమందు రామామాత్యుని ధన్యాసియే కానవచ్చుచున్నది. అతఁడిచ్చినలక్ష్యములో రి - ధలు క్వాచిత్కముగానే ఉన్నవి. తులజామహారాజు మతమునను ఇది ఔడుపరాగమే.

ఇప్పటి వ్యవహారమున ఇది ఉత్తరాంగమందలి కోమలధైవతమునకు సంవాదిగా పూర్వాంగమందలి ఋషభమును కూడ కోమలపఱుచుకొని రక్తిని పెంచుకొన్నది. కనుక తోడి మేళమున ఇటీవలివారు దీనిని చేర్చినారు. ఇట్లిది ఔడవ - సంపూర్ణరాగము.

రి - ధ లు రెండును నిలుకడలేని అనువాదిస్వరాలు మాత్రమే. గాంధారము రిషభమునకు దిగినవెంటనే షడ్జమునకును, నిషాదమునకు ధైవతమును తాకినవెంటనే

పంచమమునకును, వచ్చినప్పుడే విశ్రాంతి. గాంధారనిషాదములు తమస్థానమున శుద్ధముగా నిలువవచ్చుగాని కంపితగమకములతో ఆరోహణమందును, దిరుజాటుతో అవరోహణమందును సంచరించుట ఈరాగమును చక్కగా వెలయఁజేయును. ఆరెంటిస్వరములును సంవాదులు కనుక ఇందు జీవస్వరములు. మధ్యమము స్వస్థానమున శుద్ధముగా నిలిచి రక్తినిచ్చును.

స గా మ, మ గా, ప ని ధా ప, మ ప ని స, ఇట్టిప్రయోగములు ముఖ్యములు.

స ని ప మ ప గా, గ మ గ స ని స ధా ప - ఇట్లును ప్రయోగింప వచ్చును.

౯. నాట

చాల ప్రాచీనమైనరాగము. ప్రాచీనములైన యేడుశుద్ధస్వరజాతులలో ధైవతి, ఆర్షభి తప్ప తక్కినయైదుజాతులును 'హిందోళము' నకు ప్రకృతులని, వానినుండిపుట్టిన 'భాషారాగము' 'పింజరి' యని, దానినుండిపుట్టిన 'భాషాంగ' రాగము 'నట్ట' అని - గోవిందదీక్షితుఁడు వ్రాసెను. నాట, నాటి అనియుఁ దీనికే పేరు. దీనిలక్షణనిర్వచనములో పూర్వికులు ఆధునికులును ఏకకంఠముగానుండుట విశేషము. విద్యారణ్యులమతమున ఇది మొదటిమేళమఁట. పాటలు, పురాణములు, భజనలు, నాటకములు - వీనిలోనెల్ల దీనినే మొదలు వాడుట మనసంప్రదాయముగానుండెడిది.

మేళక్రమమున ఇది 36-వ మేళము. చలనాట యనుపేరు అసంఖ్యను సూచించుటకై యేర్పడినది. అంతేకాని చలనాట వేఱు నాట వేఱు అనుకొనుట అవిచారిత రమణీయము. ష - రి, అం - గ, శు - మ, ష - ధ, కా - ని, స్వరములు గలది. రిషభమును నొక్కి గాంధారమునకును, ధైవతమును నొక్కి నిషాదమునకును ప్రాఁకవలయును. ఇందలిగాంధారము అంతరమునకన్న, నిషాదము కాకలికన్న ఎక్కువగా పలుకునని, వానిని మృదుమధ్యమ మృదుషడ్జములని వ్యవహరించిరి రామామాత్య సోమనాథులు. అదిగమనింపఁదగినది. గాంధారమునకు మధ్యమమునుండియు నిషాదమునకు షడ్జమునుండియు శ్రుతినిచ్చి కంపితగమకములతో పట్టవలయును. కనుకనే ఈరాగమందు స మ - ప స అను దాట్లు లక్ష్యములలో ఎక్కువకానవచ్చును. ఆరోహము సంపూర్ణముగాను, రి - ధ లను వదలి ఔడవముగాను, నిషాదమునుగూడ వదలి చతుస్స్వరముగాను సంచరింపవచ్చును. అవరోహమున ధ - గ లు వర్జ్యములు.

స _ ప లు ముఖ్య విన్యాసస్థానములు. రి _ మ లలోను విన్యసించవచ్చును. ధైవ తము అనువాదిస్వరమునూత్ర మే. ఆరోహమున గాంధారము పొడిగించవచ్చును.

ఘనరాగముగనుక సంయుక్తస్వరరచన దీనికి జీవమునిచ్చును.

౧౦. పాడి

పహాడి, పహడి అనియు రూపములు గలవు. మాళవగౌళజన్యము. గాంధార వర్జితమై ధైవతము వక్రముగా సంచరించు షాడవరాగము. సరిమ పధ పనిస _ సనిపధ పమరిస అను సంచారముగలది.

రత్నాకరకర్త దీనిని గ్రహింపలేదు. రామామాత్యుడు 'గహీనషాడవరాగము' గానే దీనిని లక్షించినాడు కాని 'శుద్ధరామక్రియ' మేళమునచేర్చినాడు. అనగా మధ్యమము మాత్రము తీవ్రము. తక్కిన స్వరాలన్నియు సమానమే. ఇందు కొంత న్యాయముమున్నది. గాంధారము శుద్ధముగా పర్జించినప్పుడు కాకలినిషాదము ప్రతి మధ్యమముతోడి సంవాదముచేత రాణించును. మధ్యమము శుద్ధమైనప్పుడు అనిషాదము చాలా దుర్బలస్వరమగును. రామామాత్యుని సిద్ధాంతమును ఖండించుచు గోవింద దీక్షితుడు, ఈరాగమున తీవ్రమధ్యమము వ్యవహారమున లేదుగనుక గుర్జరి (మాళవగౌళ) మేళమందే ఇది జన్యము కావలెనన్నాడు. ఈమతమే అహోబలపండితుడును సోమనాథుడును అవలంబించిరి. పుండరీకవిట్ఠలుడు 'సద్రాగచంద్రోదయము' న ఈ రాగమున గాంధారమే వర్జ్యమని చెప్పిననూ, 'రాగమంజరి'లో ధ _ గలు రెండును వదలనలెనన్నాడు. వెంకటముఖి 'చతుర్దండీప్రకాశిక'లో 'గలోపః షాడవః' అనియే కలదు. కాని 'అనుబంధము'లో ధైవతము వక్రముగాఁగలదను సవరణ యున్నది. అనఁగా 'పధనిసా _ సనిధపా' అనుసంచారములేదని, 'పధపనిసా _ సనిపధపా' అని సంచరించవలెనని, ఆతని మతము. కాని అతఁడు రచించినదని సుబ్బరామదీక్షితులు ప్రచురించిన గీతమందు 'పసనిస' అను నిషాదలంఘన మే యెక్కువగాఁగలదు. 'పనిసా' అని ఒకతూరిమాత్రమే కానవచ్చుచున్నది. అర్థమేమనఁగా, ప్రధానసంవాదిస్వరమైన గాంధారము లేదుగనుక నిషాదము ఉండినను చాలా దుర్బలముగానే ఉండకతీరదన్న తత్వమును ఆయన లక్ష్యమున సూచించినాఁడన్నమాట. తులజామహారాజు దీనినే అనువదించినాఁడు. గాంధారము లేక పోయినను పంచమమున్నది గనుక, షడ్జముతో అంతర గాంధారమువలె, దానితో కాకలీనిషాదమునకు సహజసంవాదముకలదని గమనించి కాఁబోలు, ముత్తుస్వామిదీక్షితులు 'శ్రీగురుణా' అన్నకీర్తనలో నిషాదమునకు కొంచమెక్కువగా చోటుచేసి విలిపినాఁడు.

ఈ రాగములో ప్రబలమైన విన్యాసస్వరము ఋషభమే. దానితో పూర్ణసంవాదముగలిగి ధైవతమును ప్రబలముగానే స్మరించును. మధ్యమము స్వస్థానసుందరము. స - ప, రి - ధ లవలె మ - సలు సంవాదరమణీయములు. కనుక నిషాదము అనువాదిమాత్రమే.

౧౧. బౌళి

మాళవగౌళ జన్యము. బహులి, భవుళి, అనిగూడ ఈపదమునుచ్చరించినారు. 'స రి గ ప ధ స - స ని ధ ప గ రి స' అని యిప్పటి దీని సంచారము. స ని స ధ ప, ప ధ ని ధ ప - అనికూడ సంచారము చేయవచ్చును.

దీనికి గ్రహస్వరము మధ్యమమఁట! వేఱువేఱురాగాలకు భిన్నస్వరాలను గ్రహముగా స్వీకరించి పాడుపద్ధతి పూర్వకాలమున ఉండినది. కాని స్థిరస్వరముగా షడ్జము నెలకొన్నతరువాత అది అంతరించినది. కాని కొన్నివందల యేండ్లుగా ఈ గమునకీ స్వరము గ్రహమని చెప్పుశాస్త్రము మాత్రము ప్రచారముననుండినది. కొందఱు గాయకులలో అసంప్రదాయము కేవలము శ్రుతిభేదముతో స్వరరచనచేయు వింతవ్యాయామముగా ఉండెను. ఇప్పుడదియు కానరాదు. అదృష్టమే!

గోవిందదీక్షితునికాలమునకే ఇంచు మధ్యమస్వరమును వర్జించవలెనని 'నవవైణికులు' అనుచుండిరఁట. కాని మధ్యమము గ్రహస్వరముగా శాస్త్రనిదేశమున్నప్పుడు దానిని వర్జించుట న్యాయము కాదన్నాఁడాయన. కాని ఆలాపరాగాదులలో షడ్జమే గ్రహముగా అప్పటికే 'సర్వజనప్రసిద్ధము' గానుండినదఁట. కాఁబట్టి ఆపండితుఁడు ఈ శాస్త్రవ్యవహారముల విరోధమునకు ఏదోచమత్కారమైన సమాధానమిచ్చినాఁడు. కాని దాని తాత్పర్యము నాకు సుగ్రహము కాలేదు. రామామాత్యుఁడు 'మధ్యమాంశ గ్రహన్యాసా బౌలీ పంచమవర్జితా' అని లక్షించినాఁడు. అప్పటికది యిప్పటి 'లలిత' రాగమగును. సోమనాథుఁడేమో షడ్జమే దీనికి గ్రహాంశన్యాసస్వరముగా గ్రహించి మ - ని వర్జితముగా లక్షించినాఁడు. కాని లక్ష్యప్రదర్శనమునందు 'రిసనిసధ' అని అల్పనిషాదప్రయోగము నంగీకరించినాఁడు. వేంకటముఖి మధ్యమమే గ్రహస్వరమని శాస్త్రమునను వాదము చేసినను, తత్కాలవ్యవహారమును మన్నించి, మధ్యమము వదలిన షాడవరాగమనియే నిర్వచించినాఁడు. ఒక గీతమును ప్రబంధమును రచించి అందు 'నిసధ' అను ప్రయోగముచూపినాఁడు.

ఇదియు ఘనరాగమే. స - పలు, గ - ధలు సంవాదులు. నిషాదము దుర్బలమైన అనువాది. ఋషభము దానికన్నమేలు. కాని అదిగూడ విన్యాసస్వరము కాదు.

ఈ రాగమిట్లే లక్షింపఁబడినది. 'ప ని మ' అను సంచారము ప్రత్యేకముగా చూపనక్కఱలేదు. ని - ములు సంవాదిస్వరములు గనుక ఎట్లును అవిచేరక యుండలేవు.

ఈ లక్షణమునననుసరించియే ఇందలికృతులు అమర్పఁబడినవి. నిషాదగాంధార స్వరములు అనువాదులు. రి - మ - ధలు విన్యాసస్వరములై స్వస్థానములలో ప్రకాశించును. పంచమము ఆరోహికన్న అవరోహిసంచారములో ప్రబలముగా రాణించును.

౧౪. ముఖారి

మతంగుని గ్రంథమున 'ముఖారీ' అను రాగమొకటి యుద్ధృతమైనది. శార్ఙ్గదేవుఁడు దీనిని స్మరింపలేదు. ఇది అతిప్రాచీనరాగముగాఁ గానవచ్చుచున్నది. సామవేదమునుండి సంగీతకళ వేఱుపడినకాలములో ఏర్పడిన జాతిరాగాలలో ఇది మొదటిదేమో అనుకోవలసియున్నది. సామగానములో ఇప్పటికిని ముఖారి పలుకుబడులే ఎక్కువగా వినవచ్చుచున్నవి. రీ గా రీ సా, రి స నీ ధా, ధ ప ధ సా, ని ధ పా, స రి గా రీ - ఇత్యాదులు గమనింపవచ్చును. రామామాత్యుఁడు 'సర్వేషు రాగమేలేషు ముఖారీమేళ ఆదిమః' అన్నాఁడు. సోమనాథుఁడు మొదలగు ఎందఱో లాక్షణికులీమాటనే అనువదించినారు. తులజామహారాజు ప్రాచీనశుద్ధగ్రామరాగములు ఏడింటిలోని 'శుద్ధసాధారితము' గా దీనిని పేర్కొన్నాఁడు. ఇందులో వచ్చు సప్తస్వరములును 'శుద్ధ' మైనవని ప్రాచీనలాక్షణికులందఱును అన్నారు: అనఁగా సామవేదపు స్వరములన్నమాట. కోమలఋషభమునకును కోమలధైవతమునకును శుద్ధశబ్దమును ప్రయోగించు వాడుకవచ్చిన తరువాతికాలములో 'కనకాంగి' 'కనకాంబరి' అని 'శుద్ధ' స్వరమేళమొకటి గణితప్రకారముగా సృష్టించి, దానిలో ఒక 'శుద్ధముఖారి' ని గల్పించి, ఇప్పటి ప్రాచీనముఖారిని దేశ్యరాగముగానంగీకరించి, శాస్త్రగౌరవమును తమరుచిని నిలుపుకొన్నారు కొందఱు బుద్ధిమంతులు!

ఇప్పటి దీని సంచారము స రి మ ప ధ సా - స ని ధ ప మ గ రి స అని. ఱం వ మేళమున చేరినది. ఇది సామాన్యలక్షణము. నిషాదగాంధారాలు రెండును ఎంతముఖ్యములైనను స్వస్థానములో నిలువవు. గాంధారము ఋషభమునంటుకొని చాలా మృదువుగాఁ గాని, మధ్యమమునుండి ఋషభమువఱకు దిగజాఱుచుఁ గాని సంచరించును. నిషాదమును ఇట్లే ధైవతపడ్జములతో కలిసియుండును. మధ్యమము పంచమమువఱకు ఎక్కుదిగుజాఱులతోఁ గాని కంపితముతోఁ గాని సంచరించును. శుద్ధముగా స్వస్థానమందు నిలిచియు రాణించును. 'స రి మా' అను ప్రయోగముతో సంవాదముగల 'ప ధ సా' అనుచోటును, ని ధ మా, ని ధ ప ధ సా, స ని ధా, అనుచోటులందును ధైవతము

చతుశ్రుతిగా స్ఫురించును. 'ధ మా' అను నడకలో కోమలతీవ్రములు రెండును గలవు. కోమలధైవతము విన్యాసస్వరము కాదు. చ - ధైవతము భైరవికంటె ఇందెక్కువ ప్రభావముగలిగి కొంతవఱకు విన్యాసస్థానముగూడ నగును. ప ని ధ సా, ప గా రి స, రి గ సా, స రి నీ ధ మా, స రి గా రీ, స రి మ గా రి - ఇత్యాది ప్రయోగములు రాగస్ఫోరకములు.

తాళ్ళపాక వారెక్కువగా వాడినరాగాలలో నిదొకటి.

౧౫. రామక్రియ

పాల్కురికి సోముఁడు దీనిని పేర్కొన్నాఁడు. ప్రాచీన 'క్రియాంగ' రాగములు ౧౫-టిలో దీనిని ౧౩-వదిగా గోవిందదీక్షితుఁడు పేర్కొనెను. తరువాత విద్యారణ్య మతానుసారముగా తానుల్లేఖించిన ౧౫ మేళములలో దీనిని ౧౨-వదిగా గ్రహించెను. దానికి శుద్ధరామక్రియ యని పేరిచ్చినాఁడు. రామామాత్యుఁడు సోమనాథుఁడును దీనిని గ్రహించినారు. వెంకటమఖి మేళపట్టికలో ఇది ౨౧-వది. ఆసంఖ్యను సూచించుటకే 'కాశి రామక్రియ' అను పేరు దానికీయఁబడినది. ఈ మేళమునకే 'కామవర్ధిని' అను నామాంతరము 'కనకాంగి' సంప్రదాయమున వచ్చి వాడుకలో ఇప్పుడునిలిచినది. 'సింహరామక్రియ' 'నాదరామక్రియ' ఉన్నవి గనుక దీనిని 'శుద్ధరామక్రియ' అనవలసి వచ్చినదని ఊహింపవచ్చును.

ఋ - రి, అం - గా, ప్ర - మ, ఋ - ధ, కా - ని స్వరములు గలది. సంపూర్ణము. షడ్జగాంధార పంచమాలు జీవస్వరాలు. స - ప, రి - ధ, గ - ని స్వరములు, రి - మ, గ - ధ, మ - ని, స్వరములు, స - గ, గ - ప, ప - ని, ధ - స స్వరములును పరస్పరముగా వేఱువేఱువిధముల సంవాదము చేత ప్రకాశించును. ఈ మూఁడవస్వరగతియందలి సంవాదమే ఈరాగస్ఫూర్తి కెక్కువపనికివచ్చును. 'స గ రి గ పా మ ప ధ నీ ధ సా - స ని ధ ప మ గ రి స, అని సామాన్య సంచారము. రి - మ - ని స్వరాలు అనువాదులు. ధైవతముగూడ దుర్బలమే. విన్యాసమున కర్హముగాదు. కనుక ని - రి లు షడ్జమును, మ - ధలు పంచమమును ఆశ్రయించుకొనియే ఇందు సంచరించును. స గ రి మ గ ధ మ ని ధ స, స ధ ని ధ మప ధగా, ప గ మ రి గా - ఇట్లు దాట్లతో సంచరించవచ్చును. ఎన్నిచుట్లు తిరిగినను స - గ - ప లలో ఏదోయొకదానియందు విశ్రమించుకోక తీఱదు. పార్శ్వనాథుఁడిందు ఋషభమే లేదనెను.

సోమనాథ రామామాత్యులు ఇందలి గ - ని స్వరములకు మృదుమధ్యమ మృదు షడ్జములని చేరిడినారు. కాని ఆధారషడ్జశ్రుతితో పూర్ణసంవాదముగల గాంధారము విన్యాసస్వరమైనప్పుడు స్వస్థానమును వదలి కదలఁజాలదు. అనువాదిగా నుండుటచే నిషాదమేమో యిప్పటికిని మృదుషడ్జమనఁ దగినదిగానే యున్నది.

మాళవగౌళజన్యముగా మతియొక రామక్రియను సోమనాథుడు ఇదే స్వరగతితో లక్షించినాఁడు. ఇందలి రామక్రియ తీవ్రమధ్యమరాగముగానే అమర్పఁబడినది.

౧౬. రీతిగౌళ

రీతిగౌడ, రీతిగౌర అనియు రూపాంతరములు. రామామాత్యునికి పూర్వము ఈ రాగము అల్పప్రచారమని తోఁచుచున్నది. తాళ్ళపాకవారి రచనలలోను ఇది చాల అపురూపముగా నుపయుక్తము. సోమనాథుఁడు దీనిని తలపెట్టలేదు. రామామాత్యుఁడు దీనినే మేళముగా గ్రహించి స రి గ మ లు శుద్ధములనియు పంచశ్రుతి ధైవతమనియు నిషాదము కైశికియనియుఁ జెప్పెను. అప్పటికిది ఇప్పటి ౧౦-వ మేళమగు 'నాటకప్రియ' యగును. ఈ మతమును తీవ్రముగాఖండించి వెంకటమఖి ఈ రాగమును భైరవిమేళజన్యముగా నిర్వచించెను. అనఁగా ధైవతము శుద్ధమన్న మాట. కాని యిది ఆతనితండ్రి గోవిందదీక్షితుని మతమునకే విరుద్ధము. అతఁడును రామామాత్యుని మతమును ఖండించి దీనిని శ్రీరాగమేళములోఁ జేర్చెను. అనఁగా చతుశ్రుతి ధైవతముగలదనుట. దీనినెతీఁగియున్నను సుబ్బరామదీక్షితులు వెంకటమఖి మతమునే ఆశ్రయించెను. అంచును వెంకటమఖిమూలగ్రంథమందు భైరవియే మేళముగా గ్రహింపఁబడి రీతిగౌళ తజ్జన్యముగానుండఁగా, అతని పేరిటి రాగానుబంధమందు అది తలక్రిందైనది! రీతిగౌళ - నారీరీతిగౌళ - మేళము, భైరవి అందుజన్యము.

ఇప్పటిలక్ష్యముల నాలోచింపఁగా రామామాత్యుని శుద్ధషడ్భము కానరాదు గాని దీక్షిత - మఖుల ధైవతములురెండును ఇమ్మఁగలవు. సామాన్యసంచారము 'స గ రి గ మ ని ని సా - స ని ధ మ గ రి స' అనవచ్చును. చ - రి, సా - గ, శు - మ, చ - ధ - కై - ని స్వరములు. పూర్వోత్తరస్థాయిభాగములలో గ మా - ని సా అను పరస్పర సంవాదముగల నుడికరములు ఈ రాగమునకు జీవములు. ఈ నడుమ మ - ని స్వరములసంవాదమునకు ప్రాముఖ్యమేర్పడును. ఉత్తరభాగములో నిషాదము ప్రబలమై ధైవతమును, పూర్వాంగమున దానికితోడు గాంధారముప్రబలమై ఋషభమును, మింగివేయును. రి గ స, మ గ స, స గ మా, ని ని ప, ని ని సా ఇట్లు రి - ధ లను లంఘించి ప్రయోగించవలయును. ని ధ మా అన్నప్పుడు ధైవ

తము తీవ్రమై, ప ధ ప, ప ధ మ. అన్నప్పుడు కోమలమై దుర్బలస్వరముగానుండును. ధ _ రి స్వరములు రెండును న్యాసస్వరములుగావు. మధ్యమము షడ్జముతోడ సంవాదియై ప్రధానన్యాసస్వరముగానుండును. కనుకనే ఆరోహావరోహములందు పంచమము దుర్బలమైపోయినది. ఇందలి 'స ని ప ని సా' అనుప్రయోగము మంద్ర స్థాయియందు మాత్రమే వాడవలెనని రాగసంకేతము.

ఘనరాగము. సంయుక్తస్వరప్రాధాన్యముగలది.

౧౭. వరాళి

వరాళిదేశమువారితోడి సంబంధమును ఈపేరు తెల్పును. వరాటి, వరాడి అనియును రూపములు దీనికిఁగలవు. రత్నాకరకాలమునకే అంతరించిన ప్రాచీన గ్రామరాగములలోనే మూఁడు 'వరాళి' రాగములున్నవి. తరువాత ప్రతాప వరాళి, సామవరాళి - ఇత్యాది బహురాగములలో ఈసంప్రదాయము అంతర్గతమై యుండుట తెలియవచ్చును.

౭౨ మేళముల సంప్రదాయములందు ఇది 36-వ మేళము. ధాలివరాళి, ఝూలవరాళి అని సంఖ్యాసూచకమగు ద్వివిధనామములు గలది. ఋ _ రి, ఋ _ గ, ప్ర _ మ, ఋ _ ధ, కా _ ని స్వరములు. సంపూర్ణసంచారముగలది. 'సగరిగమ' అను వక్రసంచారముండవలెనని కొందఱి పట్టుడల; కాని నిజముగా అవశ్యకముకాదు. 'స గ రి గ' అను ప్రయోగము రిషభము దుర్బలమైన అనువాది స్వగమని సూచించుటకు మాత్రము పనికివచ్చును. సోమనాథుని మతమందు దీనికి సాధారణ గాంధారము. దీనికతఁడు 'శుద్ధవరాటి' అని పేరిడినాఁడు. కాని శుద్ధగాంధారము గ్రహించిన వెంకటమఖిగూడ దీనిని 'శుద్ధవరాళి' అనియేపిలిచినాఁడు. కనుక రెండును వేఱు రాగాలనుకొనలేము. సాధారణగాంధారముతోడిరాగమును తర్వాతివారు 'పంతువరాళి' అని పేర్కొన్నారు. 'పంతు' శబ్దము పంథశబ్దభవము. మార్గమని యర్థము. పంతువరాళి యనఁగా వరాళిమార్గములోనే కొంతభేదముగల రాగమన్నమాట. ఇట్టిదే గౌళిపంతు, ముఖారిపంతు. వెంకటమఖికాలమునకే ఈపంతువరాళి వచ్చిచెలకొన్నది. అది 'పామరప్రియ' మని, గీతప్రబంధగాయములకు దానిని వాడరాదని, అతఁడు అసహ్యించుకొన్నాఁడు! ఆపంతువరాళిగూడ తరువాతికాలమున స్వరసంవాదనియమాలకు లోఁగి సాధారణమును వదలి అంతరగాంధారమును దెచ్చుకొన్నది. దాని నిప్పటివారు పేరుమార్చి 'కామవర్ధని' యనుచున్నారు. ఇంకను ఉత్సాహవంతులైన తరుణులు కొందఱు త్యాగరాజాదుల పంతువరాళికీర్తనలను

స్పష్టముగా సాధారణగాంధారప్రయోగమేచేసి పాడ సాహసించుచున్నారు! అది యట్లుండనిండు.

వరాళియందలి శుద్ధగాంధారము చతుశ్శ్రుతిఋషభస్థానమున పుట్టి కంపితగమక ములతో సాధారణగాంధారముదాకఁ జొగుచుండును. కాని చతుశ్శ్రుతి ఋషభమునకే ఇది మాఱుపేరని కొందఱుచేయు ప్రయోగములు రాగస్వరూపమునకే హానికరములు. రిగమధని స్వరాలైదును స్వస్థానములో ఎప్పటికిని నిలువక ఆడుచునేయుండును. రిషభము షడ్జముతోను ధైవతము పంచమముతోను కలసినట్లుండి అతికోమలముగా వర్తించును. మధ్యమము పంచమమునందును నిషాదము షడ్జమునందును ఏకీభవించినట్లు తీవ్రతమముగా ప్రసరించును. దీనినిషాదమును కాకలి యనుటకంటె సోమనాథుఁడను నట్లు మృదుషడ్జమనుట యుక్తతరము. కనుకనే 'పధసా' అని ప్రయోగించుట దీనియందు వాడుకకు వచ్చినది.

ఇదియు ఘనరాగమే.

౧౮. లలిత

చాలా ప్రాచీనమైన రాగము. మతంగుఁడు దీనిని గ్రామరాగమగు 'టక్క' కు 'భాష' గా లక్షించినాఁడు. శుద్ధమైన మతంగలక్షణపాఠము లభింపలేదు. ఉన్నదానిని పట్టిచూడఁగా రి - హీనమై ధైవతద్విత్వము గలదన్నట్లు తోఁచును. ఆతఁడిచ్చిన లక్ష్యములో పంచమము దుర్బలముగా నుండుట గమనింపవచ్చును. ఇప్పటి యనుభవములో 'టక్క' రాగమునకు శు - రి, అం - గా శు - మ, శు - ధ, కా - ని లే స్వరములు. దానియందుఁగల 'మ రి గ స - స ధ - ధ ని ధ స; ధ మ ప మ రి గ - ఇత్యాది వక్రసంచారములు వదలి ధారాళమైన ఆరోహావరోహాలతో 'లలిత' ముగా ఈరాగము బయలుదేరినది. రామామాత్యుని కాలానికిది మాళవగౌళ మేళములోఁ చేరినది. పంచమము పూర్తిగావదలిన షాడవరాగముగా అతఁడు లక్షించి నాఁడు. సోమనాథునికి 'లలిత' అని యొకస్త్రీరాగమును, 'లలిత:' అని యొక పుంరాగమును లభించినవి. మొదటిదానికి శుద్ధమధ్యమమును రెండవదానికి ప్రతిమధ్యమ మును వచ్చినఁట. మొదటిదానిని 'శుద్ధలలిత' అనికూడ అన్నాఁడతఁడు. తక్కిన స్వరాలు సమానమే. రెంటియందును పంచమమున్నను దుర్బలమే. గోవిందదీక్షితుల కాలమునకిది శుద్ధముగా 'సషాడవఃపంచమవర్జనాత్' ఐనది. ముద్దుస్వామిదీక్షితు లును తరువాత సుబ్బరామదీక్షితులును ఆ సంప్రదాయమునే రక్షించుకొనివచ్చినారు.

కాని యీవల 'వసంత' కును 'లలిత' కును స్పర్ధ కలిగినది. రెంటిలోను మొదట దుర్బలముగానున్న పంచమము క్రమముగా అంతర్ధానమైనది. సంగీతకళా

రహస్యనిధి రామరాజభూషణుఁడు 'వసంతము మహాసంపూర్ణభావోన్నతి' గలదిగా చెప్పినాఁడు గనుక ఆరాగమందు 'చ్యుతపంచమము' ప్రయోగించవలెనన్నారు సంగీతవైయాకరణులు! పంచమములేని రాగములలో మధ్యమస్వరము పంచమమువలె-షడ్జమువలెఁగూడ - ప్రధానమైన అంశన్యాసస్వరముగా మెరవడికివచ్చును. దానికి తరువాతిస్వరమైన ధైవతము చతుశ్రుతిగా నున్నప్పుడే రెంటికిని సంవాదము ప్రబలముగా వినవచ్చును. షడ్జముతో అంతరగాంధారమునకున్న సహజసంవాదమే శుద్ధ మధ్యమముతో చతుశ్రుతిధైవతమునకు కలదనుట స్పష్టము. కనుక వసంతము మాళవ గౌళలో పుట్టినదైనను ధైవతము తీవ్రమైపోయినది. ఆ మ - ధ ల సంవాదమును మరిగినవారి వాడుకలో లలితకును తీవ్రధైవతమే వచ్చినిలిచినది. ఫలముగా 'సీతమ్మ మాయమ్మ' అను త్యాగయ్యగారి 'లలిత' కీర్తన తీవ్రధైవతముతోనే పాడు వాడుక వచ్చినది. శాస్త్రమునకు రెండురాగములును మాళవగౌళజన్యములనియే చెప్పుట సంప్రదాయము. ఈభ్రాంతిలో కొందఱు వసంతకు శు - ధ ను, లలితకు చ - ధ ను మార్చి అంటఁగట్టినారు!

మధ్యమప్రాబల్యముచేత 'వసంత'లో ధైవతము తీవ్రమై నిలిచినది గనుక 'లలిత'ను గూడ నిలుపుకోవలెనన్నప్పుడు కొంచెము దృష్టిని మార్చుకొనవలసివచ్చును. ఇందలి అంతరగాంధారమును న్యాసాంశస్వరముగా గ్రహించి ప్రయోగించితిమేని శుద్ధధైవతము దానితో సంవాదము చూపుచు రక్తినియ్యఁగలదు. శు - మ, చ - ధ లకున్నంతదూరమే అం - గా, శు - ధ లకును కలదు గదా! గాంధారమును మధ్యమమును ఈరాగములలో షడ్జముతో సమానసంవాదముగల స్వరాలేకనుక వసంతలో గాంధారమునుగాని లలితలో మధ్యమునుగాని వదలుకోలేము. కాని వసంతకు మధ్యమమును లలితకు గాంధారమును ప్రధానజీవస్వరాలుగా గ్రహించి పాడినచో రెంటిభేదము స్పష్టపడును. మఱి శుద్ధధైవతముతో సంవాదముగల స్వరముగనుక శుద్ధఋషభము వసంతకంటె లలితలో ప్రబలముగా తోఁచును. మరీ, గమధా మగరీ, రీగమగరీ, ధారిసరీ - ఇత్యాది ఋషభన్యాసములు ఇందు రంజించును. 'రిమగరి_సరిమగ' అని కూడ కలదన్నాఁడు తులజామహారాజు. న్యాయమే. ఇట్లే గాంధారముతో స-ప సంవాదముగల నిషాదముగూడ వసంతకంటె ఇందు ఎక్కువ ప్రత్యక్షముకాఁగలదు. నీధమగా, గగమధనీ, సనీధమధనీ - ఇత్యాదిగా ప్రయోగించవచ్చును. ధ-గలను దాఁటుక, ఈడ్చి, ద్విగుణీకరించి యెక్కునగా వాడవలసినది ఈరాగతత్త్వము. మంద్రస్థాయి మధ్యమమువఱకు ఈరాగమునమాత్రము సంచారము కలదని, సరిసమగమ అను ఆరోహణసంచారముండవలెనని, చెప్పుట అంతప్రధానవిషయము కాదు. గ-ధలు దీని జీవాతువులు. వానిచేరికలో గగధా, ధగా, గగనీధగమగధా, ధగధారీ, ఇట్లు

మధ్యమమును త్రోసిరాజన్నను రక్తిచెడదు. గీతాంతమందీరాగము పాడఁదగినదని యొక సంప్రదాయము.

౧౯. శంకరాభరణము

మతంగ శార్ఙ్గదేవులీరాగమును గ్రహింపలేదు విద్యారణ్యుల ౧౫ మేళములలో నిదొక్కటి. పాల్కురికి సోమనాథుఁడు దీనిని జేరొక్కన్నాఁడు. రామామాత్యుఁడు దీనిని గ్రహించెనుగాని శ్రీరాగమేళమునఁ జేర్చినాఁడు! దానికి ఆతనిని చెడఁదిట్టినాఁడు వెంకటమఖి. ఇప్పటి మేళాలలో ఇది ౨౯ వది. చ-రి, అం-గా, శు-మ, చ-ధ, కా-ని స్వరములుగల సంపూర్ణరాగము. సోమనాథుఁడు 'మల్లారి' మేళమున దీనినిజేర్చి ఇందలి గాంధారము మృదుమధ్యమమని, నిషాదము మృదుషడ్జమని, నిర్వచించినాఁడు. ఆనిషాదలక్షణ మిప్పటికినిచెల్లును. గాంధారము అంతరముగానే నిలిచినది. మధ్యమము గాంధారముతోకలిపి మృదువుగాకాని, పంచమముతోకలిపి కొంత తీవ్రముగాఁగాని ప్రయోగింపఁబడును. కాని శుద్ధమధ్యమ మిందు నిలుకడగానుండదు. రి-ధ లు కూడ స్వస్థానమును మీఁదియే ఆడుచుండును. గాంధారముగూడ రి గ రి అన్నప్పుడు ఒకచుక్కతక్కువ పలుకును. ఇట్లు స-ప లుతప్ప అన్నిస్వరములును స్వస్థానమున వదలియుండుటయే దీనిస్వరూపము. దీనిభావోన్మీలన పటిమయంతయు అండే యున్నది ఇదిగమనింపక వీణమెట్లనుగాని, హార్మోనియం-పియానా మొద లైనవాని పలకలనుగాని నమ్మికొని శుద్ధమేళస్వరములతో పాడినప్పుడు ఈరాగము కఠోరముగా నుండును. రామామాత్యుఁడు దీనిని మధ్యమరాగమని, సోమనాథుఁడు అధమరాగమని, తలఁచిరి. వెంకటమఖి 'రాగరాజ'మనెను. ఇది ఈరాగజీవితమంవలి భిన్నావస్థలను సూచించును. ఇప్పటికేమో యిది రాగరాజమే. కాని శ్రుతిభేదములుచేసి పామరరంజనకై దీనిని పాడుగాయకులు కొందఱు నేఁడు దీనిని మరల అధమస్థితికే లాగుచున్నారు. మంచి నాగుఁబామునడకలో నున్నన్ని మెలికలు, ఎక్కడతాఁకినను జీవశక్తియుఁ గలిగినదికనుకనే యీ పేరు దీనికి సార్థకమనిపించును. స ధా, స ని పా, గ మ ధా పా, స ధ సా ని పా, గ ప గ మ రి, రి గ సా, స గ రి గ మా, స ధా గ మ - ఇత్యాదులు దీని జీవసరణులు.

౨౦. శ్రీరాగము

ఇదియు చాలాప్రాచీనమైనరాగము. కాని రత్నాకరమున దీనిపేరు కానము. పాల్కురికి కవి దీనినుల్లేఖించెను. విద్యారణ్యమతములో ఇది మేళము. చ-రి,

సా - గా, శు - మ, చ - ధ, కై - ని స్వరములు గలది. ఈ మేళమునకే ఆధునికులు 'ఖరహరప్రియ' అని పేరుపెట్టినారు. దీని యిప్పటిసంచారము 'స రి మ ప ని స - స ని ప ధ ని ప మ రి గా రి స' అని. దీనిలక్షణమును వివరించుచు గోవిందదీక్షితులు షడ్జస్థాయిలో తారషడ్జము మొదలు తారనిషాదమువఱకును గల సంచారమందు గ - ధ లను వదలవలెననియు, ఇట్లే పంచమస్థాయి మధ్యషడ్జస్థాయి సంచారములలో మధ్యమధైవతములను తొలగింపవలెననియు, నియమించినాఁడు. రామామాత్యుఁడు గ - ధ లు కదాచిత్తుగా వచ్చునన్నాఁడు కాని వాని వక్రసంచారమును చెప్పలేదు. సోమనాథుఁడు గ - ధ లు ఇందు వైకల్పికములని యంగీకరించి నను లక్ష్యప్రదర్శనమున 'స రి మ ప ని స - స ని ధ ప మ గ రి స' అను జోడవ సంపూర్ణగతినే యాశ్రయించెను. వెంకటముఖి తండ్రిలక్షణమునకు ప్రోద్బలముగా 'గధయోఃస్థానవర్జితః' అని చెప్పవలసినాఁడు. అనఁగా రి గ మ - మ గ రి, ధ ని స - స ని ధ' ఇట్టి సంచారము లేదనుట. రాగలక్షణానుబంధమున ఈ విషయమింకను స్పష్టీకరించి ఆరోహమందు 'అల్పధైవత' మనియు, అవరోహిలో 'గవక్ర' మనియు చెప్పఁబడియె. 'అల్పధైవత' అనుమాటకు 'ప ధ ని ప - ఈ ప్రయోగము మాత్రము యే గీతప్రబంధ కీర్తనములలోఁగాని రాగాలాపన మొదలైనవిలోఁగాని యొకసారి రావలెనేగాక పలుమారు రాకూడదని పూర్వాచార్యుల మతము' అని సుబ్బరామదీక్షితులు టీక వ్రాసెను. 'రి గ రి స - ప ధ ని ప - ఇవి ఈ రాగము వకు విశేషరంజనములఁ గలిగించెడి జీవస్వరప్రయోగములు' అనికూడ ఆయనయే వ్రాసెను. విశేషరంజనము గలిగించు జీవస్వరము ఒక్కమాఱుకంటె ఎక్కువగా రాఁగూడదను నియమము వింతయైనది ! మఱి వెంకటముఖి రచించిన·ని చెప్పఁబడిన గీతమున ధైవతగంధమే లేదు ! ఆయనతానములోను అది ఒకటేమాఱు మెఱసి మాయమైనది. త్యాగయ్యగారి సుప్రసిద్ధరత్నమైన 'యెందరో మహానుభావులు' అను దానియందు ధైవతముకానరాదు. తులజేంద్రుని కాలమందును ఇది ధైవత రహితముగానే యుండినదని, 'స స ని ధ ప ధ ని స' అను ప్రయోగము క్వచిత్తుగా కలదని, తెలియవచ్చుచున్నది.

సంప్రదాయమును శాస్త్రమును కొంతఅట్లుండనిచ్చి పరీక్షించితిమేని ఈరాగమునకు స్వరూపదానము చేసినవి 'స రి మా - మ ప నీ, రి మ పా - ప ని సా' అను పరస్పరసంవాదులైన నడకలని తెలియవచ్చును. ఈ సంవాదమును పూర్తిగా నిర్వహింపవలెనన్నప్పుడు షడ్జపంచమాలవలె రి - మ - ని స్వరాలుగూడ స్వస్థానములందే నిలిచి నడవవలసి వచ్చినవి. కనుక గ - ధ లు, సహజముగా పరస్పరసంవా

దము లేనివి, కేవలము అనువాదముగానే నిలువవలసినవి. పంచమమునుండి నిషాదము నకు ప్రాకుసమయమున ఊతగా ధైవతమును, ఋషభమునుండి షడ్జమునకు దిగువేళ పట్టుగొమ్మగా గాంధారమును పనికివచ్చినవంతే. కనుకనే ధైవతమున్నను లేనట్లే, గాంధారమును అతికోమలముగా, ఇందు స్ఫురించుచున్నవి. 'పనీ' అన్నప్పుడు 'పధనీ' 'సనీ' అనుచోట 'సధని' అన్నట్లు ప్రయోగించితిమేని ఇందలి నిషాదము రక్తిప్రదముగా నుండును. రి _ మ _ ని స్వరాలను రి మా రి రి, రి పా మ మా, ప సా ని నీ ఇట్లు వల్లికంపితములతో ప్రయోగించినచో శ్రీరాగమంతర్ధానమై 'మధ్యమావతి' ప్రత్యక్షమగును. ఈ భేదముచేతనే శ్రీరాగము ధీరశాంతముగాను, మధ్యమావతి ధీరోద్ధతముగాను, స్వరూపవైశిష్ట్యమును సంపాదించుకొనును. ఇది గమనింపని వారి పాటలో కట్టకడపటి శాస్త్రపుటనక 'పధనిప' వినబడువఱకును 'ఇది శ్రీరాగమా మధ్యమావతియా?' అను సందేహము తెగదు. అట్లు తెగియు ఫలము లేదు.

ఇదియు ఘనరాగము. సర్వవిధముల శుభప్రదాయకమైన రాగరాజమని దీనిని పలువురు ప్రాచీనులు పొగడినారు.

౨౧. సామంతము

విద్యారణ్యులకంటె ప్రాచీనుల గ్రంథములలో ఇది గానరాలేదు. రామామాత్యుడు, గోవిందదీక్షితులు, సోమనాథుడును దీనిని లక్షించినారు. ముగ్గురును దీనిని మేళముగా గ్రహించినారు. ముగ్గురిమతమునను దీనికి ష _ రి, అం _ గా, ఋ _ మ, ష _ ధ, కా _ ని స్వరములు వచ్చును. గోవిందదీక్షితుని లక్షణముప్రకారము నాటకును దీనికిని భేదమేమో తేలదు. గ్రహాంశన్యాస సంవాది వివాదులును తుల్యములే. రామామాత్యుడు దీనిలోని గాంధార నిషాదములు అంతరకాకలులని, నాటలోనివి చ్యుతవధ్యమ గ _ చ్యుతషడ్జ ని _ లని లక్షించెను అనగా నాటలోని గ _ ని స్వరములు అంతరకాకలీ స్థానములకంటె ఒక శ్రుతి యెక్కువగా పలుకునను. సోమనాథుడును ఇట్లే ఈ రెంటికిని భేదముచూపెను.

తండ్రిమతమునుదాసించి వెంకటముఖి ఇందలిఋషభము పంచశ్రుతియని నిర్ణయించెను. నిషాదగాంధారములు కాకల్యంతరములే. కనుక ఒకధైవతము తప్ప తక్కినవన్నియు శంకరాభరణస్వరాలే కనుకనే అయన దీనిని 'శంకరాభరణచ్ఛాయ' అన్నాడు. రామామాత్యుడు శంకరాభరణమును లక్షించుచు

శ్రీః

శ్రియైనమః శ్రీనివాసాయనమః

(౧)

శంకరాభరణము — ఆదితాళము

అన్నమాచార్య కృతి — (సంపు. ౩ ; పదము ౨౪)

—: పల్లవి :—

౧. ౮ గమా పపా గమరీ సస । సా ౮ని ధ్.ని సా ౮ ౮

అ ల రు లు గు రి యగ నా డిన దే

౨. ౮ గమా పధపా గమరీ సస । గరిసని ధ్.ని సా ౮ ౮

అ ల రు లు గు రి యగ నా డిన దే

౩. ౮ గమ పసని పా గమ ధపపా గమరీ స । గరిసని ధ్.ని సరిస సా

అ ల రు లు గు రి య గ నా డిన దే

౧. ఁ గమా పపా మమమమ । పాధని పా మగ గామప గా

అల కలఁ గులు కుల నల మే లు మం గ

౨. మరి గమా పధపా పమపా నిధనీ । సస సనిసని ధపాఁ పమగా పమ

అల కలఁ గులు కుల నల మే లు మం గ

౩. గరి ససా ససా సనిధప ధని । సనిగరి సనిధరి సని పాఁమ పమ

అల కలఁ గులు కుల నల మే లు మం గ

౪. గరి గమా పధని సాఁరిగ పుగరిస । సగరి సనిస సధని నిపధ పమగ మ

అల కలఁ గులు కు ల న ల మే లు మం గ

గరి (అలరులు గురియగ)

—: చరణము :—

ఁ గమా పపా పప మమ । ఁ మపా సధప పమ పమ గా పమ

అర విరి సొబ గుల నతి వలు మె చ్చఁ గ

గరి గమ పధపా గమరీ సని । సా గరిగా ‌ ‌

అర తె ర మ రు మన ఎ డి న దే

౧. ‌ ‌ పపా గమా పాధని సని । సాగరి సస సధనీ సస

న రు సగ పూ ర్వ దు వా ళ్ళ పు తి రు పు ల

౨. ‌ ‌ పధపా మగమ మపధని స స ని । సరిసా మగరీ ససా సరిసధ నిస

ప రు స గ పూ ర్వ దు వా ళ్ళ పు తి రు పు ల

౧. ‌ ‌ పసా ససా సనిధా పాధని । సస సధసని పా పమగా పమ

హా రిఁ గ ర గిం పు చు న ల మే లు మం గ

౨. గరి ” ” । సగరి సనిస సధని నిపధ పమగ మ

న ల మే లు మం గ

గరి (అలరులు గురియగ)

౨. మట్టపు మలపుల _ మట్టెల కెలపుల । తట్టెడి నడపుల _ దాటెనదే
పెట్టిన వజ్రపు పెండెపు దళుకులు । అట్టిటు చిమ్ముచు _ నలమేలు మంగ. (అలరులు)

౩. చిందుల పాటల _ శిరి పాలయాటల । అందెల మ్రోతల _ నాడెనదే
కందువ తిరువెం _ కటుపతి మెచ్చగ । అందపు తిరుపుల _ నలమేలు మంగ. (అలరులు)

లఘుటీక :—

అలకలఁ గులుకులఁ = ముంగురులందలి కులుకులతో.

అరవిరి సొబగులఁ = సగము వికసించిన పూల అలంకారములను, అథవా అట్టిపూలవంటి యందాలను.

ఆరతెర = నటించువ్యక్తి సగము కానవచ్చునట్లు పట్టినతెర, చూచువారి కుతూహలము ఇనుమడించుటకు.

పూర్వదువాళపు తిరుపులు = 'మొట్టమొదలు నటి రంగస్థలమునకు వచ్చునప్పుడు రెండుకాళ్ళతో కుప్పళించి యెగిరి నేల తాకు లోపలనే ఒకచుట్టుతిరిగి దూఁకుట' యని కీ. శే. ప్రభాకరశాస్త్రిగారియూహ. 'వరుస పూర్వ' అనియే పాఠము. లయమునకు చాలదని 'వరుసగ' అను చేర్పు.

మట్టపు మలపులు = లయబంధము శిథిలముకాని అంగవిక్షేపములు.

కెలపులు = చప్పుడులు. 'కెలయు' ధాతువుభావార్థరూపము. దీనికి 'విజృంభించు' అను శ _ ర లోని యర్థము సామాన్యము. 'కెలె' ధాతువునకు కన్నడమున 'ధ్వనిచేయు' అనియే యర్థముకలదు.

తట్టెడి నడపులు = సళబ్దముగా అడుగులు పెట్టుటలు.

పెండెపు తళుకులు = బిరుదుగా పాదమున ధరించు అందెల మెరుగులు.

చిందుల పాటలు = రాగభావములకంటె లయము ప్రధానముగాఁగల పాటలు.

శిరిపాలయాటలు = అర్థము అస్పష్టము. 'చిఱుపాలయాటల' అని పాఠముండునేమో. 'పుల్లైయాట్టమ్' అను పదమునకు తమిళులో 'చాంచల్యము' అను నర్థముగలదు. అప్పటికి చిఱుత దుడుకుఁదనము అని యర్థము కాఁగలదు.

కందువ = చోటు అని సామాన్యార్థము. అనుకూలము, సత్యము, చమత్కారము — ఇత్యాదిగా ఛాయార్థములెన్నోకలవు. తాళ్ళపాకవారు ప్రాసస్థానములలో సుఖముగా ఈపదమునందుకొని వాడుదురు - ఎక్కువ అర్థవివక్ష లేక.

—[౦]—

(౨)

శంకరాభరణము — అట్టతాళము

(తాళ్ళపాక శ్రీ వేంకటశేషాచార్యులవారిచ్చిన వ్రాఁతప్రతిలోనిది)

[తాళమును అందే నిర్దిష్టము]

—: పల్లవి :—

౧. ఁ సస ధప పాఁమ గమపధాప పపమగమా । ఁ పప ధాఁని సాఁ ఁఁఁఁ

పాడ గం టి మ య్యా మి మ్మ పురు షో త్త మా

౨. ఁ సస సధసని పాఁమ గమా పధప ధపమగ సరిగమ । పమ పప ధాఁని సరిస సనిధప గమప గ

పాడ గం టి మ య్యా మి మ్మ పురు షో త్త మా - -

౩. మరి సస సని ధారిససా పాఁమ గమ పధనిస సనిధసమధపమ । గరి గమ పసని ధని సనిసగరీ సనిధప గమప గ

పాడ గం టి మ య్యా మి మ్మ పురు షో త్త మా

మరి (పాడగంటి) - - - - - । - - - సాఁ ఁఁఁఁ సా

మా మ

—: అనుపల్లవి :—

౧. సం సం ని సం రీ రిం సం సాం ౽ ధ ని సాం ౽ సం ।

ము నె డ య క ప య్యా మ

౨. సం సం ని సం గ రిం పుం గ రిం సాం ౽ సం ని ప ధ నీ సాం ౽ సాం ౽ గ ।

ము నె డ య క ప య్యా మ

౩. రిం సం నీ సం ని సం రిం గ పుం ప గ రిం సాం రిం ని సం ధ ని ప ధ ని సాం మ ప ధ ని । సాం ౽ సం ధ సం ని పాం మ గ మ ప ధా ప సం ని ధ ప గ మ ప గ

ము నె డ య క ప య్యా మో నే టి రా య ౽ డా

మరి (పాడగంటిమయ్యా)

—: చరణము :—

౧. ౽ గ మ పా ప మ గ మ ప ధా ప ప ప మ గ మాం । ౽ గ మ ప ధా ని సం పా ౽ ౽ ౽ ౽

కో రి మ మ్మ నే లి న టి కు ల మై వ మా

అ. (గమ పానిధ ధా(మ గామ పధప పమధప మపమగ। మ్మా గమ్మ పధని సాధ సనిపా (పామ్మా

ఓరి మ మ్మ నే లి న ట్టి ఱ్ఱ ల నై వ మా చ్చా ల్

(గమ పధమప మగ గరి గమప గమరి సా। (సమ మగగామ ప మధ పమ పా (((

నే రి చి వె ద్ది లి చ్చి న ని ధ్రా న మా

ని. (సస సా (ని సా (సగరి రిరి। ససస రిసస నిధ్రా నిసా (((((

గా ర విం చి ద ప్పి దీ ర్చు కా ల మే ఘు మా

అ. (సస సనిగరి సా (ని సా రిగరిరి సా రిసా సని। సని సని సా (రి గా రి గా (గా మప ప గమ

గా ర విం చి ద ప్పి దీ ర్చు కా ల మే ఘు మా మా ఘు

రి సస మగగరి సా సరి సనిధప మగరిగమప ధని। సా ((రి సనిధా పా (మ గపమా పసనీ సగరీ సనిధప గమప గ

చే రు వ చి త్త ము లో ని శ్రీ ని వా సు డా

మరి (పాడగంటిమయ్య)

ఈతీరుగానే క్రిందిచరణములు.

౭. భావింప గైవసమైన - పారిజాతమా ! మమ్మ - చేవదేర గాచినట్టి - చింతామణీ !
కావించి కోర్కులిచ్చే - కామధేనువా ! మమ్మ - తావై రక్షించేటి - ధరణీధరా ! (పాడగంటి)

౩. చెడనీక బ్రతికించే సిద్ధమంత్రమా ! రోగా - లడగించి రక్షించే ది - వ్యాషధమా !
బడిబాయక తిరిగే - ప్రాణబంధుడా ! మమ్మ - గడియించినట్టి వెం - కటనాయకా ! (పాడగంటి)

లఘుటీక :—

ఎడయకవయ్య = వదలి పోవలదయ్య.
నేరిచి = జ్ఞానము సంపాదించి.
నిధానము = నిధి.
కాలమేఘమా = నీలమేఘము - లేక కాలమందు వర్షించు మేఘము - వంటివాడా.
కైవసము = చేతికందినది.
చేవదేర = సారము వెల్లడియగునట్లు.
కావించి = సృష్టిచేసి.
తావై = శరణమై.
సిద్ధమంత్రమా = ఫలసిద్ధియైన మంత్రమువంటివాడా.
బడిబాయక = వెంట వదలక
గడియించినట్టి = సంపాదించుకొన్న - సృష్టిచేసికొన్న.

———[o]———

(3)

శంకరాభరణము — రూపకతాళము

అన్నమాచార్య కృతి — (సం. ౫; ప. ౧౩)

—: పల్లవి :—

౧. ఁ సని ధపా ఁఁ మ। గా ఁ మ ప ధ ప ప మ గ మా। ఁఁ గ మ పా ను। పా ఁఁ ప ధ

మ ల సీ జూ డ రో మ గ సిం హ ము

౨. సని సా ధని పా ఁ మ। గమపధా ప పపమగ పమ। గరి గమపధని। పా ఁఁ సని ధప

మ ల సీ జూ డ రో మ గ సిం హ ము

౩. ధని సనిగరీ సనిధా పమ। గమపధని సని ధపపమ గ। మరిగమ పాధని ధారీస సని। పా ఁ రీసనిధపమగమప

మ ల సీ జూ డ రో మ గ సిం హ ము

ధని (మలసీ)

—: అనుపల్లవి :—

౧. గమపా పసధని। సస్సా సా ని। సరి నిసధ నిధా పా। మా పనిధా పా మని॥ధని
అలవి మో తీన మా య ల సిం హా ము (మలసీ)


౨. ం గమా పా ం పసధని। సారిగరిస సనిధనిసా। సగరిసా ం సధసనిపా। మపధని సా ం ం గమప॥ధని
అలవి మో తీన మా య ల సిం హా ము (మలసీ)

౩. ం గమప ధనిప మపధని। సా గామగరిస సనిధనిసా। సని గరిమగ రిసనిధపా। మపమగరిస రిగమపధని॥గరి
అలవి మో తీన మా య ల సిం హా ము (మలసీ)

—: చరణము :—

ం గమపా ం। పా ం మ ధప మగ। గరి గా ం మధ పమగ। గరిగా మప గమరిస ని
అదివో చూ డరో ఆ ది మ పురు షో త్త

సస మగరి ం ం సస। సరి నిసా ధ. నిసస। ం స సమ గరిగ। మపా ం ం ం
మా దయో బ ళ ము మీం ది వె ను సిం హా ము



ఇట్లే క్రిందిచరణములు.

౨. మెచ్చి మెచ్చి చూడరో - మితిమీతినయట్టి । చిచ్చుఅ కంటితోడి - జిగిసింహము ;
తచ్చిన వారిధిలోని - తరుణిఁ గౌఁగిటఁ జేర్చి - నచ్చిన గొళ్ళ శ్రీ - నరసింహము. (మలసీ)

౩. బింకమునఁ జూడరో - పిరితీయక నేఁడు । అంకపు దనుజ సం - హారసింహము ;
వెంకట నగము పె . వేదాచలమూపై - కింకలేక వడిఁ బెరి - గినసింహము. (మలసీ)

లఘుటీక :—

మలసీఁ = మలయును, సంచరించును.

అదివో = అదిగో.

పెదయోబళము = పెద్దఅహోబిలక్షేత్రము. చిన్నఅహోబిలము, పెన్నఅహోబిలము అను క్షేత్రములు వేఱు గాఁగలవు.

చిచ్చుఅకంటితోడి = అగ్నిమయమైన కంటితోఁగూడిన ; నరసింహమూర్తికి శివునివలె అగ్నిమయమగు మూఁడవకన్ను గలదు.

జిగి = ప్రకాశించునట్టి.

తచ్చిన వారిధి = మథించిన సముద్రము ; అందలి తరుణి = లక్ష్మి.

నచ్చిన గోళ్ళ = గోళ్ళను నమ్మిన ; గోళ్ళను - చక్రాద్యాయుధములను గాదు - నమ్మియే కదా హిరణ్యకశిపు సంహారార్థ మవతార మెత్తినది.

ఖింకమున = ధైర్యముతో, భయపడక.

పిరితీయక = వెనుదీయక.

అంకపు = తొడమీఁది.

వేదాచలము = అహోబిలపర్వతమున కింకొక పేరు.

కింక లేక = కోపము లేక. ఉన్న కోపమంతా హిరణ్యకశిపునితోఁ బోయినది. ఇప్పుడు పరమదయాళుమూర్తి.

(೪)

ಶಂಕರಾಭರಣಮು — ಮಿಶ್ರಚಾಪುತಾಳಮು

(ಅಲ್ಲಸಾನಿ ಪೆದ್ದಣ — ಸಂ. ೩ : ಪ್ರ. ೩೮೨)

—: ಸಾಹಿತ್ಯ :—

ಪ. ಲಲಿತಾಂಗಿ ಸಾಮಜವರಗಮನೆ ಸಲಿಪಿ ಪಾಲಿಂಪುಮಾ ಕಲಿಮಿ ಕಾಮಿತಮುಲೊಸಗು ಮಾ ಪಲುಕುಲು ಮುದ್ದುಗಾರೆ ಪ್ರೇಮಮುನ

ಅ. ಪಲುಕುಲು ಮುದ್ದುಗಾರೆ ಪ್ರೇಮಮುನ ಪಲಿಕಿ ಪಲಿಕಿ ಪಲಿಕಿ

౨. గ గామగ మాపమ పాధప । మగమపధని సాఁ ఁఁ । సనిగరి సనిధా పాపమ । మధపమ గామరీ సరి
జ వ్వా వ మే జ న్నె వ ట్టి న ది

౩. గ ,, ,, ,, । మగమపధని సరి గామగరీగరిసా । ఁ సనిగరి సనిధరి సనిధప । మపసా సనిధప పమగస
,, ,, ,, ,, మే జ న్నె వ ట్టి న ది

రిగ (జవ్వాది మెత్తినది)

—: చరణము :—

ఁ గమ పధమపమగ । పమగమరీ సా మగరీ । సాఁఁఁ సరి । గాఁ గామపగామా
ము ద్దు ల మా ట ల ది ఆ ది చె క్కా

రి సా రీ గామగ । మధప పమగ గరిపమగరి సా । ఁని సరిసరి సాఁధ.నీ.నీ. । సాఁ ఁఁఁఁ
ట ద్దు ము ల కాం తి యు ల రి న ది

ఁ పా ధాఁని పామ । ధపమగమా పాధని । సాఁఁఁ సాఁని । సగరి రీరీరీ
గ ద్ద రి చూ పు ల ది ఆ ది త న

స సా రిగపరిగా సరిసనిధపాఁమ పధని సాఁసాధధాసని పాఁమమధపమగా గమరీ సరి ॥ గ
ముద్ది చెలియమిదనోరగియున్నది (జవ్వాది)

ఈరీతి గనే క్రిందిచరణములు.

౨. పుత్తడిఁబోలినది - అది తన - చిత్తము నీ సొమ్ము చేసినది;
గుత్తపు గుబ్బలది - అది ఆల - చిత్తజుని లెక్క-నేయనిది. (జవ్వాది)

3. ఎమ్మెలు యెఱుఁగనిది - అది తన - కెమ్మోవిఁ జిఱునవ్వు కెరలున్నది!
కమ్మకొనఁగ వెం - కటరాయ నీ - కమ్మని గాఁగిటఁ గలసియున్నది. (జవ్వాది)

సూచన :— ఇందలి ప్రతి పాదమందును 'అది' అను పదమును పాట సౌకర్యమునకు భావక్తికై శేకులలో లేకున్నను చేర్చఁబడినది. ఇష్టము లేనిచో వదలవచ్చును.

లఘుటీక :—

జన్నెవట్టినది = యజ్ఞియశబ్దభవము జన్నియ, జన్నె : యజ్ఞార్థముగా ఎత్తియుంచిన పదార్థము. ఇక్కడ జన్నెపట్టుట అనఁగా ఒకరికై - ఇతరులకుఁగాక - సంకల్పించి పెట్టుట.

గద్దరిచూపులు = బెదరించు చూపులు.

పుత్తడి = బొమ్మ; క్రమముగా బంగారు బొమ్మ, బంగారు అను నర్థములు వచ్చినవి.

ఎమ్మెలు = పెద్దతీకాలు, పొగరుఁబోతుఁదనములు. తెలుఁగులోని 'పెరిమె' దీని ప్రాఁతరూపము.

—[o]—

(౫)

శంకరాభరణము — ఆదితాళము

(అన్నమాచార్య కృతి — సం ౨ : ప. ౮౩)

—: పల్లవి :—

౧. సా ప మ గా ప మ గ రి సా ౮ ని, స స గ రి గా ౮ ౮

సా ప ము లే సం బళ మెపు డు

౨. సా పా ధ ప మ గ మా ప మ గ రి సా ౮ ని, ।

సా ప ము లే సం ,, ,,

౩. సా స ని ధ ప ధ ప మ గ గ మ రి । సా గ రి గ ము ప మ మ గ గా ౮

సా ప ము లే సం బ ళ మె పు డు

౪. (సా ౮ స) స ని ధ రి స ని ధ ప ప మ గ రి । స రి గ మ ప మ గ మ గా గ (మ రి)

సా ప ము లే సం బ ళ మె పు డు ఈ

౮. (పా ఁ ని) గ మ ప ప | ప ని ధ ని । పా ధ ని (పా ఁ మ) గ మ ధ ప | ప మ గ రి
ఆ ప ద ఁ బ డి | నే న ల | నే నా

౯. (పా ఁ మ) (గ మ) పా ధ ని | పా ఁ ని । (ధ ని) (పా గ రి) స ని ధ ప | ప మ గ రి
ఆ ప ద బ డి | నే న ల | నే నా

౧౦. స స రి గ మ ప ధ ని పా రి గ మ ప రి స । స ని గ రి స ని ధ రి స ని ధ ధ ప మ గ రి
ఆ ప ద బ డి | నే న ల | నే నా (పాపమ్ములే)

—: చరణము :—

౧. ఁ గ మ ప ప పా ప ప । మ మ పా ధ ని పా ఁ మ మ గ ప మ
ఎ న్ని పు రా ణ ము లె టు వ లె వి న్నా

౨. గ రి గ మ ప ప ప ధా ప మ మ । ప ధ ధ ప ధ రి స ని పా ఁ మ గ మ ప మ
ఎ న్ని పు రా ణ ము లె టు వ లె వి న్నా

గరి గమ పధ మప గమ గరి సని। స రి గమ పా ।।

మ న్ను మ సు పు ది మ్మా రి త న మే

౧. । సా సని ధప ధప మగ (గ పమ) । ప ప పని ధని సస సా

న న్ను నే నె కో న గ లే న టి నా

౨. । సా సని ధప ధప మగ (గ సా రి) । గ మ పా ధని సస సని ధప

న న్ను నే నె కో న గ లే న టి

౩. ధని సా సని ధ ప ధప మగ పమగరి। నిసరిగ మపధని సా రిం దం సా

న న్ను నే నె కో న గ లే ప టి నా

౧. । సస నిధ పధని। సా ధని పా । మ గమపగ మరి

వి న్ను వి హు కు ల కు బె ఱి చే నా

౨. । సా సా సని ధని పా మపధని। సనిదం రిం సనిధ పమగరి

వి న్ను వి ను కు ల కు బె ఱి చే నా

ఇదే రీతిగా క్రిందిచరణములు.

౨. ఎందఱు పెద్దల - నెట్లఁగొలిచినా — నిందల నామతి నిలిచీనా ?
కందువెటేఁగి చీఁ - కటికిఁ దొలఁగనఁట — అందపుఁబరమిఁక నందేనా ? (పాపములే)

౩. తిరువేంకటగిరి - దేవుఁడె పరమని — దరిగని తెలివిఁక దాఁగీనా ?
తిరముగ నిను జిం - తించిన చింతే — నిరతము ముక్తికి నిధిగాదా ? (పాపములే)

లఘుటీక :—

ఏదో ఆపదవచ్చినప్పుడు, ఇతరులు తన్ను నిందించినప్పుడు, కవి చేసికొన్న హృదయాశ్వాసన మీపదవస్తువు.
సంబళము = బ్రతుకును నడుపు బత్యము ; నా జీవితమును నడపు జీతము పాపములే.
మన్నమనుప్ర = బ్రతికిన బ్రతుకు.
విమ్మరితనము = విధినిషేధములు గమనింపని నడత.
విన్నవినుకులు = ఇతరులాడుకొనఁగా విన్నమాటలు : 'నా స్వరూపము నాకే తెలియదు. ఇఁక ఇతరులేమన్నను నాకేమి భయము' అని తా.
చీకటికిఁదొలఁగను = అజ్ఞానమునుండి తప్పించుకోను.
అందపుఁబరము = సర్వసుందరమైన పరలోకము, ముక్తి.
తెలివి ఇఁక దాగీనా = ఇఁకమీఁద తెలివి ప్రకాశింపక మానునా ?

———[౦]———

(౬)

ముఖారిరాగము — ఆదితాళము

(అన్నమాచార్య కృతి — సం. ౨; ప. ౧౮౦)

—: పల్లవి :—

౧. (స ని ధ్ స స రి రి । ప మ గా (రి రి సా) ( )
బ్ర హ్మ గ డి గి న పా ద ము

౨. (స రి నీ ధ్ స స రి రి । రి మ పా ధ ప మా ప మ గ రి । రి గ సా సా రి గ
బ్ర హ్మ గ డి గి న పా ద ము

3. స గ రి స నీ ధ్ స రి రి స రి మ ప ధ । మ పా మ గా రి । ,, ,,
బ్ర హ్మ గ డి గి న పా ద

౧. (రి మ మ పా ధ మ । పా (ప ప మ ధ ప ప మ గ రి ॥ స రి
బ్రహ్మ ము తా నె నీ పా ద ము

((బ్రహ్మ)

౩. ఁ రి మ మ పా సని నిధ ధమ । ఁ పా ప రి రి మ పా ధ ప మా ప మ గ రి ॥ స రి
బ్రహ్మ ము తా నె నీ పా ద ము

౩. ఁ రి మ మ పా సని నిధ ధా । సా ఁ రిఁ సని ధప మప సని ధప మగ రీ । స రి
బ్రహ్మ ము తా నె నీ పా ద ము

౪. ఁ ,, ,, । సరి మా పమ గరి సరి సని ధపా మగ రి ॥ స రి
పా ద ము ((బ్రహ్మ))

—: చరణము :—

౧. ఁ మ ను మ మ మ మ గ రి సా । రి రి మా పా ప ప
చె లఁ గి వ ను ధఁ గొ లి చి న దీ పా ద ము

ఁ రి మా ప పా పా ధ మ । పా ఁ ని ధ పా ధ ని
బ లి త ల మో పి న పా ద ము

అ. ధపమమా మ మమ ధపమగరిస। రిమరిమ పా ఁ మ మనీధధ పస

చెలగి వసు ధగా లి చి న దీ పా దము

ఁ రిమా పపా పానిధ ధమ। పా ఁ ధసనిపధ పా ఁ ఁ

బలి తల మో పి న పా ద ము

ఎ. ఁ నిధా పధా ససస స। ఁ సనిధగరీసా రం ని ధప

తలఁ కక గగన ము త న్ని న పా ద ము

ఆ. ఁ నిధా మపా ధధసస। ఁ రం పమ గరిస రీగరం సని ధప

తల కక గగన ము త న్ని న పా ద ము

ఁ రిరీమపా నిధధా ధరం। సనిధా పా మప సనిధపమగరిస॥ రిగ

బలరిపుఁ గా చి న పా ద ము

((బహ్మ)

ఇట్లు క్రొందిచరణములు.

అ. కామినిపాపము - కడిగిన పాదము — పాము తలనిడిన - పాదము ;

క్రేమపు శ్రీసతి - పిసికెడి పాదము — పామిడితురగపు - పాదము. ((బహ్మ)

3. పరమయోగులకు _ పరిపరివిధముల ___ పరమొసగెడి నీ _ పాదము ;
తిరువేంకటగిరి _ తిరమని చూపిన ___ పరమపదము నీ _ పాదము. (బ్రహ్మ)

లఘుటీక :—

బ్రహ్మకడిగిన = దినమును రాత్రివేళ బ్రహ్మవచ్చి శ్రీనివాసుని నారాధించునని యైతిహ్యము.

చెలఁగి..... = త్రివిక్రమావతార కథ యిచట అనుసంధింపవలసినది.

తలఁకక = సంకోచింపక.

బలరిపు = ఇంద్రుని.

కామిని = ఇంద్రుని కామనకు లోపడిన అహల్య.

పాము తలనిడిన = కృష్ణావతారమున కాళియుని పడగలపైఁబెట్టి నటించిన.

పామిడి = ప్రామిడి - క్రూరుఁడని శబ్దరత్నాకరమిచ్చిన యర్థము. గయ్యాళి, ధూర్తుఁడు అను నర్థములను వే. ప్రభాకరశాస్త్రి గారిచ్చిరి. (చూ. బసవపురాణ పీఠిక. ౧౨౦) ఇక్కడ ధూర్తు లేక ఉద్దండము అను నర్థమే యుచితము. వ్యుత్పత్తి నిర్ణయింపఁదగును. కల్కియవతారము అభిసంహితము.

—[o]—

(౭)

ముఖారిరాగము — జంపెతాళము

అన్నమాచార్య కృతి — (సం. ౫ : ప. ౧౩౧)

—: పల్లవి :—

౧. ప ధ స సా సరిసని ధ ప ప । మ గ రీ మ పా పా ధ ని పా ధ మ
సి రి దో లం కొ డి ప గ లు చీ క టా యి తఁ డో మి

౨. ప ధ స సా ఁ ప ప ధ స రి గ రి స ని ధ ప । „ „
సి రి దో లం కొ డి ప గ లు „ ..

౩. ప ధ స ప ప ధ స రి ప మ గ రి గ రి స ని ధ ప । ధ ప మ గ రి మ పా ప ప ని ధా మ మా
సి రి దో లం కొ డి ప గ లు చీ క టా యి తఁ డో మి

౧. ప ప ని ధ ప ప మ ధ ప మ గ రి స । స రి నీ ధ్ స రి మ మా ఁ గ రి మ ప మ
ఇ ర వు చె లి సి యఁ దె లి య నీ యఁ డ టు గా న

౨. (పపా నిధ పరి రిమ పాధప మాపమ గరిస । సరినీ ధ్ా సనిరిమ పా (ధమ
ఇర వుదెలి సె యఁ దె లి యు నీ యడ టు గా న


౩. (పధ్ా రిం సనిధప సనిధప పమగరిస । సరిమా మగ రిమపధ నిధమ పధసరి గరి
ఇర వుదె లి సె యఁ దె లి య నీ య డ టు గా న

౪. సస సా గరిం సనిధప పా సనిధప । మగరీ మపా ((((
నిరిదో లం కె డి పగ లు చీ కట్లా

—: చరణము :—

పప పా ప పప ధమమ । (ధప మా (ప పమ గా రిరి స
తల పో య హరి నీ ల ద ర్ప ణం బో యితఁడు

సరి పమ గరిసా సరినీ ధ్ా సస । సరిమ రి మ పా ((ప
వెలఁ గు చు న్నఁ డు బహు విభవ ము ల తో డి



(సిరిదొలం)

ఇట్లు క్రింది చరణములు.

౨. మేర మీఱిన నీల - మేఘమో యిత డేమి । భూరి సంపదలతో - బొలయుచున్నాడు ;
కారుణ్యనిధి యట్ల - కాబోలు ప్రాణులకు । కోరికలు తలపులో - గురియునటు గాన. (సిరి)

3. తనివోని ఆకాశ - తత్వమో యితడేమి । ఘనుడీ తిరువేంక - టాద్రివల్లభుడు ;
ఘనమూర్తి యటువలెనె - కాబోలు సకలంబు । తనయందె యణగి యు - ద్భవమందుట గాన. (సిరి)

లఘుటీక :—

శ్రీ వేంకటేశ్వరుని నీలమూర్తిని పలుతెరగులుగా ఊహ్పోహించి సమర్థించుచున్నాడు కవి :—

సిరిదొలంకెడి = లక్ష్మి - కాంతి - తొనకుచున్న.

పగలు చీకటా = పగటిపూట నేయుండు చీకటియా ? — ఎందుకనగా :—

ఇరవుదెలిసియు తెలియనీయఁడు = తనస్వరూపము స్పష్టముగానున్నను తెలియనీయక వఱుగుచేయును కనుక. వెలుగున్నను కన్నులు గానరానిది గదా పగలు చీకటి.

హరినీలదర్పణంబో = ఇంద్రనీలమణితో చేసిన యద్దమా?

లోకంబు కలదెల్ల వెలిలోన కనిపించును గాన = ఉన్న ప్రపంచమంతయు తనలోపలను వెలుపలను చూపును గనుక అద్దమే.

పాలయు = వ్యాపించు.

తనివోని = ఎంత దర్శించినను తృప్తికానట్టి.

సకలంబు ... గాన = ప్రపంచమంతయు, ఆకాశమందే పుట్టి అందే అణఁగినట్లు, పరబ్రహ్మమైన ఇతనియందే జననమరణములను గాంచును గనుక.

———[౦]———

(౯)

ముఖారిరాగము — అట్టతాళము

(అన్నమాచార్య కృతి — సం. ౩: ప. ౪౭౫)

—: పల్లవి :—

౧. ఁ ప ధ ని ధా ఁ పా మ ధ ప మ గా రీ సా । ఁ సా ఁ రి రీ మ గ గ రి రీ ఁ ఁ ఁ ఁ ఁ స రి
ఆ త ఁ డో పో చె లి యా మా యా త ఁ డు

౨. మ ప ధ ధ రి స ని ధా పా మ ప ధ మ పా మ గ రీ రి గ సా । ఁ ఁ సా ఁ రి రి మ ప మ గ రి రీ ఁ ఁ ఁ ఁ మ గ రి స
ఆ త డో పో చె లి యా మా యా త డు

౩. రి మ ప ధ ధ స స రి స రి గ రి స ని ధ ప రి మ ప ని ధ ప మ గ రీ రి గ సా । ఁ స రి రి మ మ స మ ప ధ ప మ గ రీ ఁ ఁ ఁ మ గ రి స
ఆ త డో పో చె లి యా మా యా త డు

౪. రి మ ప ధ ధ స స రి స రి మా గ రి సా గ రి స ని ధ రి స ని ధ ప మ గ రి గ । సా ,, ,, ,,
ఆ త డో పో చె లి యా మా (ఆత ఁ డో)

—: అనుపల్లవి :—

౧. ౮ ప ధ సా సా ధ సా సా ౮ ని ని ధ ధా
చే త నే ప ర ము చూ పి

౨. ౮ ప ధ సా సప పధ ధసా ౮ సరి సా ౮ ని
చే త నే ప ర ము చూ పి

౩. నిధధా పధ సరిగరి రీ ౮ధ ధసరీగరి సరి సా ౮౮రీ ని నిధ। ధా ధసధరి సనిధా పాపధ మపా మగరి సరి॥ మ
చేత నే ప ర ము చూ పి చే లు వై న యా త డు

౪. ౮ పధ సరిగరి సరిసరి మూఘుగరీ రిగసా రిని నిధ। ధా పధ పరి సనిధా మా పాసనిధప మగరిగస సరి స॥ రిమ
చేత నే ప ర ము చూ పి చే లు వై న యా త డు (ఆతడే)

—: చరణము :—

౧. ౮ ధ ప మా మా రీమా పధప మగరిరి మా। ౮ రి మ పా పా పధమ పధపధ పా
కు ప్ప లు గా క న్తూ రి యు కుంకు మ యు మ యి నిం డ

అ. ఁ ధ ప పనిధప మా రిమ పధమపా మగరిసా । ఁరిమ పాసనినిధధా ధరిసనిధా పధపధపా
కు ప్ప లు గా క స్తూ రి యు కుంకు మ యు మ యి నిం డి

ఁ రిమ పాధప మాపమ గరీ రిగసా । ఁధ్‌స రిమ పా ఁఁఁఁఁఁఁ
అ ప్ప ళిం చు కో ని యున్న యా తఁ డు

ఁ పసనిధమా పానిధధా సా సా । ఁధస రీరీ రీఁ గరిస రిగరిగ సరీ
గొ ప్ప గొ ప్ప ము త్యా ల కు ప్పెస వ ర ము పె దిర

ఁ ధస పఁ గరిసా సరీ సా ని ధమపధ । సా ఁ సరిసీ ధప మపనిధాప మగరీ సరి ॥ మ
ఓ ప్ప తో ఁ జె ల ఁ గీ న దె కో మా యా తఁ డు (ఆత)

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA D.P.R.I. Acc. No.

ఇట్లే క్రిందిచరణములు.

౨. మలయు చెక్కుల నవ్వు - మకరకుండలముల । నలర నిగ్గులు చల్లే - యాతఁడు ;
బలువైన ముత్యాల - పదకాల హారాల । వెలుగొందీ నదే చూడ - వే మాయాతఁడు. (ఆతడే)

3. శంఖుచక్రపుఁజేతుల - సందుల బాహుపురుల । అంకెలఁ బ్రభలు మించే - యాతఁడు ;
వెంకటనగము మీఁద - విభవంపు కౌఁగిలి నా — కుంకుపగా నిచ్చే నదె - నో మా యాతఁడు. (ఆతడే)

లఘుటీక :—

పరము = పరమపదము. దానిని చేతనే చూపినాఁడు. నాచేతిలోనే మోక్షమున్నదని చూపుచున్నాఁడనుట.

మలయు = వ్యాపించునట్టి.

చెక్కుల నవ్వు మంకరకుండలములఁ అలరఁ = చెక్కిళ్ళ నవ్వు మొసలిమూతి కుండలములందు వికసింపఁగా.

నిగ్గులు చల్లే = కాంతులు వెదఁజల్లునట్టి.

సందుల బాహుపురుల అంకెలఁ = సందిళ్ళనుండు కేయూరము లనఁబడు ఆభరణముల ప్రక్కలందు.

విభవంపు కౌఁగిలి = వైభవమును చాటునట్టి ఆలింగనము.

ఉంకువ = సుంకము.

అదెకో = అదిగో ; అదిగో, అదికో — ఈ రూపములన్నిటిని తాళ్ళపాకవారు వాడినారు.

———[o]———

ర

(౯)

ముఖారిరాగము — అట్టతాళము

అన్నమాచార్య కృతి — (సం. ౨; ప. ౮౪)

—: పల్లవి :—

౧. ం స ధ్ సా రి మ పా ధ మ పా మ గ రీ రి గ పా । ం సా గ రి స ని ధ్ సా ం ం ం ం ం సా
ఎం దుం బో డ మి తి మో యె ఱుం గ ము మే

౨. రి గ రి స ని ధ్ సా రి మ రి మ ప ని ధ ప ా ం ప మ గ రి రి గ సా । ం ,, సా ం ం ం రీ మా మ గ రీ
మెం దు బో డ మి తి మో ,, ము మే

౩. గ స స రి ని ధ్ సా రి మ ప ధ స ని ధ ప ా ం ధ ప ప మ గ రి గ రి । గ స ,, సా ం ం ం ం ం సా
మెం దు బో డ మి తి మో ,, ము మా

౧. ం రీ మా మా మ రీ రి మా ప ధ ప ధ పా । ం రి మ పా ం ని ధ ప మ ప మ గ రి సా ం రి ॥ గా
కం దు వ శ్రీ హ రి క రు ణ్యే కా క (ఎందు)

అ. (రీ మా మా పరీమపా పానిధధపపా । (రి మ పా (ధ సా సనిధా పా పమగరి సా (రి ॥ గా
కందువ శ్రీ హరి కరు ణే కా క (ఎందు)


ఆ. (రీ (మ పధమప మగరీ రిగస రీమ పా సని నిధధా । (పధసా రీగరిసా గరిసనిధప పమగరి సా (రి ॥ గా
కందువ శ్రీ హరి కరుణే కా క (ఎందు)

—: చరణము :—

(పనిధా పా మపమధ పమగరి (రిగరి రిగసా । (స రి మస సరిమా (రిమ పా
ఏటి జన్మ మో నే మెఱుగ ము ప ర

(పమ మా నిధ నిధ పా (నిధప మగరీ గసా (। (స రి పమగరి రిగ సా (((((
మే టి ద్రో నే మెఱుగ ము

(పా (ధ పమగ రిమ పానిధధా సాసా । (ధా (స రీరీ సా (రిమా డా రీ
కా టం పు (గ మ ల జు (కా చిన యా



ఇట్లే క్రిందిచరణములు.

౨. ఎవ్వారు వేల్పులో _ యెఱుఁగము, సుర । లెవ్వరో నే _ మెఱుగము ;
రవ్వగు శ్రీసతి _ రమణుఁడు మా । కవ్వనజోదరుఁ _ డంతర్యామి. (ఎందు)

౩. ఇంకా నేటిదో _ యెఱుఁగము, యీ । యంకెల బాముల _ నలయము ;
జంకెల దనుజుల _ జదిపిన తిరు । వెంకటేశుఁడు మా _ విడువని విభుఁడు. (ఎందు)

లఘుటీక :—

పొడమితిమో = పుట్టితిమో.
కందుప = ఇల్లు, ఆధారము.
నేము = మేము, ఈరూపమే లేకులలో ఎక్కువగా గానవచ్చును.
గాటపు కమలజుఁ గాచిన = గొప్పవాఁడైన బ్రహ్మను రక్షించిన.
నాటకుఁడు = ప్రపంచము నాడించువాఁడు.
వేల్పులు = యజ్ఞాదులందు ఆహుతులు గొను నధికారముగల ఇంద్రాదులు.
సురలు = ఇతర దేవతలు.

రవ్వగు = కీర్తిగల, ప్రసిద్ధురాలైన. 'రవ్వ' గా దీనిని గ్రహించి 'నింద' అనునర్థము మాత్రము శ. ర. ఇచ్చినది. కాని 'రన' శబ్దజన్యముగా దీనిని గ్రహించి ధ్వని, పొగడ్త, కీర్తి అను క్రమికార్థములను చెప్పవచ్చును.

వనజోదరుడు = కడుపునఁబుట్టిన కమలము గలవాఁడు, పద్మనాభుఁడు.

అంకెల బాములఁ = పాలికి వచ్చిన పునర్జన్మములచేత.

జంకెల దనుజులఁ = భయంకరులగు రాక్షసులను.

చదిపిన = చంపినట్టి.

[°]

(౧౦)

ముఖారిరాగము — జంపెతాళము

(అన్నమాచార్య కృతి — సం. ౩; ప. ౧౭)

—: పల్లవి :—

౧. ఇది గా క సౌ భా గ్య మిది గా క తప ము మరి

౨. ఇది గా క సౌ భా గ్య మిది గా క తప ము మరి

౩. ఇది గా క సౌ భా గ్య మది గా క తప ము మరి

౪. ఇది గా క సౌ భా గ్య మిది గా క తప ము మరి

౧. రిమ మపా నిధ్ పప మగా రిరిగసా ।౮ సగరి సనిధ్ సరిరిగ సరీ
ఇది గా కవై భవం బిక న్నోక టికల దా

౨. ౮ మపరీ సనిధ పప మగరి సరి పమగరి ।గస సగరి సనిధ్ సరిమ పనిధప మగరి స ॥ రిమ
ఇది గా కవై భవం బిక న్నోక టిక దా (ఇదిగాక)

—: చరణము :—

౮ మమమా మాధపమగ రిస ।రీ రిరిరి సా ౮రిగ రిరి
అతి వజ న్మము స ఫల మైపర మయో గి వలె

౮ రిగరిసా సా సరినీధ్ ।౮ సరిరిస రిమధప పమ గరి రిగసా
ఇతర మోహ మ్మే క్కు లి న్ని యును విడి చె

౮ పప పాప మగరీ మపా ।౮ప ప ధమ పధ సా సం
సతి కోరి క లు మహా శాంత మై యిచె చూడ

< ప ధ స రీ రీ గ రీ । గ రి స ధా రి స ని ధ ప రి మ ప ని ధ ప మ గ రి స ॥ రి మ

స త త వి జ్ఞా న వా స న లో లె నుం డే (ఇదిగాక)

ఇట్లే క్రిందిచరణములు.

౨. తరుణి హృదయము కృతా - ర్థతఁబొంది విభుమీఁది । పరవశానంద సం - పదకు నిరవాయె ;
సరసిజానన మనో - జయమంది యింతలో । సరిలేక మనసు ని - శ్చలభావమాయె. (ఇదిగాక)

౩. శ్రీ వేంకటేశ్వరుని - జింతించి పరతత్వ । భావంబు నిజముగాఁ - బట్టెఁ జెలియాత్మ ;
దేవోత్తముని కృపా - ధీనురాలై యిపుడు । లావణ్యవతికి ను - ల్లంబు తిరమాయె. (ఇదిగాక)

లఘుటీక :—

శృంగార భక్తిరసములు రెండును పరిణామమైన సమాధిదశలో నొక్కటే యను తత్త్వమును బ్రతిపాదించుచున్నదీ పదము.

సౌభాగ్యము = భర్త పూర్ణప్రణయమునకు పాత్రమగుట.

వైభవము = విభువు - సర్వవ్యాపి - తనము. భగవదేకాగ్రత సిద్ధించినప్పుడు అతని సర్వవ్యాపిత్వము తనకును సిద్ధించినట్లేకదా.

విజ్ఞానవాసన = విశిష్టమైన తెలివి, సర్వమును భగవంతుడే యనునది, విజ్ఞానము. దానివాసన - తైలధారవలె ఎడతెగని సంస్కారము.

పరతత్వభావంబు = పరతత్వమతఁడే యను తలఁపు ; లేదా, పరతత్వము తానే యగుట. అది చెలియాత్మలో పట్టినది.

———[°]———

(౧౧)

ధన్యాసిరాగము — జంపెతాళము

(అన్నమాచార్య కృతి — సం. ౨; ప. ౧౯౯)

—: పల్లవి :—

౧. ఁ స ని̣ స మ గ రి సా | స రి̣ నీ̣ | స ఁ గ̃ మ పా మ మ̣ గ గ రి స
సా మా న్య మా పూ ర్వ సం గ్ర హం బ ను ఫ ల ము

౨. ఁ స ని̣ స ప మ గ రి సా | సా గ రి రీ నీ̣ | స ఁ గ̃ మ | ప ని ధ ప మ గ ప మ | ధ ప మ గ రి స
సా మా న్య మా పూ ర్వ సం గ్ర హం బ ను ఫ ల ము

౩. రి̣ని సా గ మ ప ని ధ ప | ప మా గ | గ రీ ఁ | స ఁ గ మ | ప ని సా | స ని ధ ప̣ | మ గ ధ ప మ గ ॥ రి స
సా మా న్య మా పూ ర్వ సం గ్ర హం బ ను ఫ ల ము (సామాన్య)

—: అనుపల్లవి :—

౧. ఁ గ మ ప ప ప ప ని స ని ధా ప । ఁ గ మ ప ని ని ధా ప మ గ ధ ప మ గ రీ స = ఁ
నే మ ము న బె న గొ ని యె నే డు నీ ప న క (సామాన్య)


౨. ఁ గ మ ప ని ని ప ప ప ని స స స । ఁ స రి ని స ప ధ మ ప గ మ ప ని స ని ధ ప మ గ = రి స
నే మ ము న బె న గొ ని యె నే డు నీ ప న క (సామాన్య)

౩. ఁ గ మ ప ని ప ని స స స ప్ । ప్ గ రీ స ని ధ పా గ మ ప ని ధ ప మ గ రి స = రి ని
నే మ ము న బె న గొ ని యె నే డు నీ ప న క (సామాన్య)

—: చరణము :—

ఁ ప ప పా పా ప ప ప ని ధా ప । ఁ మ పా మా ఁ గ గ మ పా ప
జ గ తిఁ బా ణు ల కె ల్ల సం పా గ బం ధం బు

ఁ ప ధా ప మ గ మ ప ప మ గ రి స స । ఁ రి ని స గ మ ప ధ ప ధ పా ఁ
త గు ల బం ధిం చు దు రి తం పుఁ గ ర్మ ము న



ఇట్లు క్రిందిచరణములు.

౨. పనిలేక జీవులను - భవసాగరంబులో । మునుఁగ లేవఁగఁ జేయు - మోహదోషమున ;
పని పూని జలధిలోఁ - బండఁబెట్టిరి నిన్ను । చెనకెవ్వరో మొదలి వేలుపనక. (సామాన్య)

౩. ఉండనీయక జీవ - నోపాయమున మమ్మ । కొండలను గొబలఁ దతి - గొని త్రిప్పు ఫలము ;
కొండలను నెలకొన్న - కోనేటిపతి వనఁగ । నుండవలసెను నీకు - నోపలేనినక. (సామాన్య)

లఘుటీక :—

చేసిన కర్మమునకు ఫలము వేంకటేశ్వరునికిని అనుభవించక తీరదని కవి ముఖాముఖిగా పరియాచకమాడు మాట యిది.

పూర్వసంగ్రహంబు = మొదలుచేసిన కర్మముచేత కూర్చుకొన్నది.
నేమమునక = నియమముచేత - తప్పక.
నీవనక = నీవు గొప్పవాఁడవని లెక్కపెట్టక.
మగుడక = మరల.
మగువక = స్త్రీని - లక్ష్మిని.
తెగి = సాహసించి.
గొబలక = గుహలందు.
తతిగొని = సమయముచూచి.
ఓపలేననక = నాచేతఁగాదనక.

[°]

(౧౨)

ధన్యాసిరాగము — అట్టతాళము

(అన్నమాచార్య కృతి — నం. ౨ ; ప. ౩౨౪)

—: పల్లవి :—

౧. ౮ ప ప పమగ గరి రిసా సా నిధ్ప్ా । ౮ నిఁనిఁ సామగ గరీ౮ సా ౮౮౮౮౮
చ ది వే బో ప్రా ణి స క ల ము

౨. ౮ ప ప పనిధప మగమప మగరీసా నిసగరిసా నిధ్ప్ా । ప్ానిఁస గమపాధప మగరీ సా ౮౮౮ ౯
చ ది వె బో ప్రా ణి స క ల ము

౩. ౮ ప పనిసరి నిసధమప గమపని సనిధపమగరి సా నిధ్ప్ా । నిఁస గమపాధపగమపమగరి సా౮౮సా
చ ది వె బో ప్రా ణి స క ల ము

—: అనుపల్లవి :—

౧. ఁ గ మ ప ప ఁ ప ని ధ ప
చ దు వు మా ఁ ది వి ద్య


౨. ఁ గ మ ప ప ని ప ప ని ధ ప
చ దు వు మా ఁ ది వి ద్య

౩. ఁ గ మ ప ని ప ప ని ప స గ రి స ఁ స ని స రి స ని ధ ప । ఁ మ ప మ ప మ గ గ గ గ మ ప ని స రి ని స । ఁ ప
చ దు వు మా ది వి ద్య చ దు వ ఁ డా యె ఁ గా ని (చదివి)

—: చరణము :—

ఁ ప ప ప ప ప ప ప ని ధ ప । ఁ మ ప ప మ గ గ గ మ ప ప
సి రు ల చం చ ల మ ని చే ఁ త ల ద్రు ప మ ని

ఁ గ మ ప ని ధ ప మ ప గ గ రి ఁ స । ఁ ని స గ మ ప ధ ప ధ మ ప ఁ ఁ ఁ ఁ
ప ర ఁ గు సం ప ర ము బ యు ల ని



ఈతీరుగానే క్రిందిచరణములు.

౨. తలకొన్న ధర్మమే - తలమోఁది మోపని । వలసి నొల్లమి దైవవశమని,
కలిమియు లేమియుఁ - గడవఁగ రాదని । తెలిసి లోభము వీడఁ - దెలియఁడాయెఁగాని. (చదివె)

3. ఏచిన పరహిత - మెంతయుఁ దమదని । వాచవులన్ని నె - వ్యగలని,
ఈచందమున వేంక - టేశుచేఁతలని । చూచి లోభము వీడఁ - జూడఁడాయెఁగాని. (చదివె)

లఘుటీక :—

చదువుమీఁది విద్య = చదువు నోటిపని, లేదా జ్ఞప్తిని పెంచుకొను మేవస్తుపని. విద్య బుద్ధి పని ; కృత్యాకృత్యవివేచన దాని ఫలము. దానిని మనుష్యులు సాధించలేదన్నమాట. తత్త్వములన్నియు పండితుఁ డెఱుఁగును; కాని తత్త్వములలో సారతమమైనదానిని ఆచరణలోనికిఁ దెచ్చుకోఁడనుట.

అధ్రువము = అనిత్యము.

తోరణిన = కలిగిన ; దొరలు ధాతువు ప్రాఁతరూపమిది, దిద్దుకు తిగ్దువలె.

దుఃఖమూలము = దుఃఖము మూలముగాఁగలది, మరియు దుఃఖమునకు హేతువైనది. సుఖమునకు ముందును తరువాతను దుఃఖమే.

తలకొన్న = ప్రయత్నపూర్వకముగా సాధించిన.

తలమీఁదిమోపు = నెత్తిమీఁదికి మనమెత్తుకోవలసిన బరువు. ధర్మము తప్ప తక్కినవేనియు మనపనులు గావనుట.

వలసి నొల్లమి = ఇది లేకులోని పాఠము. 'వలసి యొల్లమి' అని యుండఁబోలును. వలయుననుట ఒల్లననుట – రెండును దైవ వశములేకాని మనచేతిలోనివి కావు.

ఏచిన = హెచ్చిన.

పరహితము = పరులకు క్షేమకరమగు పని.

తమువలి = తమకు హితమని.

వాచవ్రులు = నోటిరుచులు. ఇంద్రియసౌఖ్యములని తాత్పర్యము.

నెవ్వగలు = నిండుదుఃఖము గలిగించునవి.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No.

———[°]———

(౧౩)

కాంభోజిరాగము — త్ర్యశ్రత్రిపుటతాళము

(అన్నమాచార్య కృతి — సం. ౩; ప. ౩౦౩)

—: పల్లవి :—


౧. ౮ పా ౮ ధ | సని ధా ని ధ పా | ప ధ మా గా పా | పా ని ధ | ౮ సని పా | పా ధా | సా | ౮౮౮౮౮ ని ధ ప ధ |
ఏ ల రా | డ మ్మా | ఇం తి రో | వా

౨. మ ప ధ ప ధ | రిం సని ధ | ధ ని పా | ప ధ ప ధా మ సా | పా ని ధ | ౮ రిం సని ప పా ని ధ | సా | ౮౮౮ సరి గ మ
డో ల రా | డ మ్మా | ఇం తి రో | వా

౩. ౮ పధపధ సామగ రిసని ధపా | పధనిధ ధపమగ గా పాసనిధా | ౮ సారిససాపా ధపూగ రిస సా౮ | ౮౮ ౮రిం సనిధపమగసరి |
డో ల రా | డ మ్మా | ఇం తి రో | వా

౪. గమ పధపధ గమ సా రిగరీ | సరిసానిధ | ధపమగ సరిగపామ పాధా | ,, ,, | రిస సా | ౮౮౮౮ పమపమ |
డో ల రా | డ మ్మా | ,, ,, | రో వా

೨. ಪೊಡೆವಟ್ಟ ಕಿರ್ದು ಪಿಡಿದಿರ್ದ ಪಿಡಿಯಂ



ఇట్లు క్రిందిచరణములు.

౩. తెల్లని పులుగుపై - తిరుగమరిగినట్టి । తెల్లని సతిపాలి - దేవర తండ్రి।
తెల్లని పఱపుపై - తేలి పొరలువెట్టు । తెల్లనికన్నుల - దెలివైనవాఁడు. (ఏలరా)

3. కొండవింటివాని - గుత్తగొనిన యట్టి । కొండుకప్రాయపు - గూఁతురు తండ్రి,
కొండలరాయఁడు - కోనేటితిమ్మయ్య । కొండ తలనెత్తి - గుఱుతైనవాఁడు. (ఏలరా)

లఘుటీక :—

ఈ పదమున శ్రీవేంకటేశ్వరుఁడు సంపత్తు, భోగము, సంతానము, సామర్థ్యముఁగల కమనీయగృహస్థుగా ప్రత్యక్షమగుచున్నాఁడు.

పచ్చని పులుగులబండి = చిలుకలతేరు.

పచ్చవింటి పిన్నబాలుఁడు = చెఱకువిల్లుగల మన్మథుఁడు. మనపాలికి మన్మథుఁడు మహాసుందరుఁడైన నిత్యతరుణుఁడైనను 'మన్మథ మన్మథుఁ'డను ఇతనిప్రక్కలో ఆతఁడు పిన్నబాలుఁడే.

చాయలు = కాంతులు.

తెల్లని పులుగు = హంస.

తెల్లనిసతిపాలిదేవర = సరస్వతికి భర్తయగు బ్రహ్మ. ఆతనికి తండ్రి.

తెల్లని పఱుపు = శేషశయ

తేలిపారలువెట్టు = తేలికగా - నిర్లేపముగా - పారలాడుచుండు ; నిద్రలేక కదలుచున్నాడనుట. ఆదే యోగనిద్ర.

తెల్లని కన్నులక = తెల్లదామరపూలవలె నుప్రసన్నములైన కన్నులతో.

తెలివైనవాడు = జ్ఞానమయమూర్తి.

కొండవింటివాని = మేరువు విల్లుగాగల శివుని.

నుత్తగొనిన యట్టి = స్వాధీనునిగా చేసుకొన్న.

కొండుకప్రాయపు కూతురు = ఎలప్రాయపు బిడ్డ : గంగ. ఆమె శివుని నెత్తినగదా కూర్చున్నది. భూలోక గంగగా, పాతాళ గంగగా పెరిగి పెద్దగాక మునుపే శివుని తలకెక్కినది గాన కొండుకప్రాయము. కొండిక, కొండొక - అనురూపాంతరములును గలవు. గంగ 'విష్ణుపాదోద్భవ' గదా.

కోనేటి తిమ్మయ్య = స్వామిపుష్కరిణితటమంగుండు శిరుమలయ్య.

కొండ తలనెత్తి = గోవర్ధనపర్వతమును తలమీదికెత్తుకొని.

గుఱుతైన = కీర్తిగల.

———[o]———

(౧౪)

కాంభోజిరాగము — రూపకతాళము

(అన్నమాచార్య కృతి — సం. ౪; ప. ౧౪౨)

—: పల్లవి :—

౧. (ప మగగా పా । పా (ధ సా సనిధా ధని । పప ధ సనిపా ధా । సా (ససనిధమప
మొ త్త కు రే అ మ్మ లా ల ముద్దు లా (డు వీ (

౨. నిధ పమ మగగా పా । (పధపధ రిసధ సనిధ పా । (పధ రిసనిపధా । సా (రిగరి ససనిధమప
డొ మొ త్త కు రే అ మ్మ లా ల ముద్దు లా డు వీ

౩. నిధ ,, । పధసరి మగ సా (ధ నిధపా । (పధ సరిగమరిగ । సా రిసనిధమ్మా పధ
డొ ,, అ మ్మ లా ల ముద్దు లా డు వీ డొ

౪. పధ ,, ,, ,, (పధ సరిమగరిప । మగరిసనిధ పమగరిసరి
,, ,, ,, ముద్దు లా డు వీ

ముద్దు లా డు వీ ం ధ ప మ్మ ।ం ప ధ స ని పా ధ్ ।సా ం ం – ధ ప మ్మ

డొ మ్మ (మొత్తకురే) ” గ మ

౧. మ్మ ప ధ స ధ ప ।ని ధ ధ ప మ గా స రీ ।ం గ గ మ గ రి సా ।రి గా స సా ం ం

డె మ్మ తొ మ్మ ప లె ను న్నా డు ముద్దు లా ం డు

౨. ం ప ధ స రి గా సా సా ని ధ ।మ ప ధ స ధ ప మ గా స రీ ।ం గ ప మ గా ం రి స రి ।రి గా స సా ం ం

ము తొ మ్మ ప లె ను న్నా ం డు ముద్దు లా డు (మొత్తకురే)


—: చరణము :—

ం ని ధ పా ప ।ప ధ మ్మ గ పా ధ్ ।ం ధ ప ధ సా ం ।ం స స ధ స ని ధ పా

చ క్కా ని యి శో ద త న్ను స లి గ తో మొ త్త రా ం గ

ం మ్మ ప ధ స పా ం ।ని ధ ధ ప మ గ సా రీ ॥ ం గ గ మ గ రి సా రి ।గా ం స ం ం ం ం

మొ క్కా ం బో యీ ం గా భ కు ముద్దు లా డు



ఇదే రీతిగా క్రిందిచరణములు.

౨. రువ్వాడి - రాళ్ళ దల్లి - రోల దన్న - గట్టె నంట । మువ్వల గంటలతోడి - ముద్దులాడు ;
నవ్వాడి - జెక్కు-లనిండ - నమ్మిక బాలునివలె । మువ్వురిలో - నెక్కు డైన - ముద్దులాడు. (మొత్తకురే)

౩. వేల సంఖ్యల సతుల - వెంట బెట్టుకొని రాగా । మూల జన్నుగుడిచీని - ముద్దులాడు ;
మేలిమి వెంకటగిరి - మీద నున్నాడిదె వచ్చి । మూలభూతి దానైన - ముద్దులాడు. (మొత్తకురే)

లఘుటీక :—

దుండగీడైన కృష్ణుని ఎవతో కొట్ట బోగా మఱొక్కగరిత వారించుట పదవస్తువు.
మొత్తకురే = కొట్టవద్దు. సామాన్య వ్యవహారములో మొత్తుట అనగా మొద్దుదెబ్బ వేయుట.
సలిగ = చనవు. రెండును ఒకమూలనుండి వచ్చిన ధాతువులే. 'చెల్లు' గూడ ఇట్టిదే. 'సలిగ'కు శబ్దరత్నాకరమిచ్చిన ప్రాపు - ఆశ్రయము అను నర్థము ఊహామాత్రసిద్ధము. చెల్లుబడి యనుట సరియైన యర్థము.

ಕೆಳಕಂಡ ಪುಸ್ತಕಗಳು ಲಭ್ಯವಿವೆ.

ಹೆಸರಿಲ್ಲದ ಹೂವು (ಕಾದಂಬರಿ) = ಪೂರ್ಣಚಂದ್ರ ತೇಜಸ್ವಿ, ಅನುವಾದ ಕೃತಿ ಪ್ರಕಟಿಸಿದವರು.

ಪೂರ್ಣಚಂದ್ರ = ತಾವೂರೆಯಲ್ಲಿ. ಕೃಷಿಕರು, ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಕಾದಂಬರಿ, ಪ್ರವಾಸ ಕಥನ, ಪ್ರಾಣಿಶಾಸ್ತ್ರ, ಮೀನು ಸಾಕಣೆ ಮತ್ತು ಛಾಯಾಗ್ರಹಣ ಕುರಿತು ಪುಸ್ತಕಗಳನ್ನು ಪ್ರಕಟಿಸಿದ್ದಾರೆ.

ಅಂಕಿತ = ಪೂರ್ಣಚಂದ್ರ ತೇಜಸ್ವಿ ಅವರ ಪುಸ್ತಕಗಳನ್ನು ಪ್ರಕಟಿಸಲೆಂದೇ ಆರಂಭಿಸಿದ ಪ್ರಕಾಶನ ಸಂಸ್ಥೆ.

ಹೆಚ್ಚಿನ ... ಅಂಕಿತ = ಕೃಷಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ಪುಸ್ತಕಗಳನ್ನು ಪ್ರಕಟಿಸಲೆಂದೇ ಆರಂಭಿಸಿದ ಪ್ರಕಾಶನ ಸಂಸ್ಥೆ.

ಪುಸ್ತಕಗಳಿಗೆ = ಪತ್ರ ವ್ಯವಹಾರ ಮಾಡಿ.

(౧౫)

కాంభోజిరాగము — జంపెతాళము

అన్నమాచార్య కృతి — (సం. ౫ : ప. ౭౭)

—: పల్లవి :—

౧. ఁ గ మ రి గ స స స స ని ధ ని ప ప ధ । సా రి గ ప మ మ గ గా ఁ ఁ

ఏ టి ను ఖ ము మ రి యే టి ను ఖ ము

౨. రి గ మ రి గ సా స ధ రి స ని ధ ని ప ప ధ । సా రి గ మ గా స రి గా ఁ సా

ఏ టి ను ఖ ము మ రి యే టి ను ఖ ము

౩. రి గ మ ప గ మ రి గ సా ధ స రి గ రి సా రి స ని ధ ప ధా । స రి గ స రీ గా ప మ మ గ గా రి గ

ఏ టి ను ఖ ము మ రి యే టి ను ఖ ము ఒ క

౧. సా రీ గా మ మ మ ప ప । ప మ పా ని ధ ధ ప మ గ గ రి గ రి గ మ గ రి సా ॥ రి గ

మా టమా త్ర ము న న ట మ ట మై న ను ఖ ము (ఏటినుఖ)

౪ అ. స రి గ॑ప॑మ॑ ప ధ ప మ॑ప । ధ స॑ స॑ ని ని ధ॑ప ప ని॑ ధ ధ॑ప మ॑ గ రి స ॥ రి గ

మా ట మా త్ర ము న న ట మ ట మై న ను ఖ ము (ఏటినుఖ)

౩. సా ం రి గా పా ధ॑ప॑మ॑గ॑ ప ని ధ॑ మ॑ప । ధ॑ స॑ ధ॑ స॑ ధ॑ సా ం స॑ ప॑ మ॑ప ధ॑ స॑ ధ॑ప మ॑ గ రి స ॥ రి గ

మా ట మా త్ర ము న న ట మ ట మై న ను ఖ ము

ర. సా ం రి గా స రి గ మ ప ధ ప మ॑ గా ప ధ । ప ధ స॑ రి॑ గ॑ మ॑ గ॑ రి॑ స॑ రి॑ స॑ ని ధ ప ని ధ॑ప మ॑ గ స ॥ రి గ

మా ట మా త్ర ము న న ట మ ట మై న ను ఖ ము (ఏటినుఖ)


—: చరణము :—

ం ని ధ పా ప ప ని ధ ప మ॑ గా మ॑ । ం గ॑ ప ధా ప ధా స॑ ని ని ధ ధా

కో న పా ను డు రి త ము లె కూ డి న ను ఖ ము

ం ప ధ స॑ పా ని ధ ధ॑ప మ॑ గ మ॑ గ రీ॑ । స॑ స॑ రి గా మ॑ ప ధ రి॑ స॑ ని ధ పా

త ను వి చా ర ము ల లో దా కో న్న ను ఖ ము



ఇట్లే క్రింది చరణములు.

౨. నింపలకు లోనైన – నీరసపు నుఖము । బొందికిని లంచంబు పుణికేటి నుఖము !
కిందుపడి పరుల ముం – గిలిగాచు నుఖము । పందివలెఁ దనుదానె – బ్రతికేటి నుఖము. (ఏటినుఖ)

3. ధృతిదూలి యిందటికి – దీనుఁడగు నుఖము । మతిమాలి భంగములు – మఱపించు నుఖము ;
పతి వెంకటేశుకృప – పడసినది నుఖము । ఇతరంబులన్నియును – నీపాటి నుఖము. (ఏటినుఖ)

లఘుటీక :—

అటమటము = మాయము.

దురితములె కూడైన = నుఖము పెరుగుట పాపముల మూలాననే. పాపములు చేయరుచుండినచే తప్ప నుఖము సాగదనుట.

